ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వార్తలు
ఆదివారం 12 అక్టోబరు 2025 | 5

యానాంలో దారుణ హత్య
- 10 సార్లు కత్తితో పొడిచి నిందితుడు పరారీ
- ప్రతీకార హత్యగా భావిస్తున్న పోలీసులు 7

అద్వితీయంగా...

అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకా.. ఆనంద నిలయ వర పరిపాలకా.. గోవిందా హరి గోవిందా.. గోకులనందన గోవిందా అంటూ భక్తజనం మొక్కారు.. ఏడుకొండల వాడా వెంకటేశ్వరా.. భక్తజనుల వాడపల్లి వెంకన్నా అంటూ కొలిచారు.. 13వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం వాడపల్లి వెంకన్న ఆలయానికి భక్తజనం పోటెత్తారు.. క్యూలైన్లు కిక్కిరిశాయి.. గోవిందుడి న్నామ స్మరణతో ఆలయం మారుమ్రోగింది.. ఆలయ ఆవరణలో ప్రత్యేక అలంకరణలో స్వామి దర్శనమిచ్చారు.. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో చేసిన ఫల,పుష్ప ప్రదర్శన ఆకట్టుకుంది.. చూసిన కనులదే భాగ్యమట అన్నట్టు ఉంది.. తిరువీధుల్లో ఊరేగిన స్వామిని భక్తజనం దర్శించుకున్నారు.. అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు.

6





పొల్లూరు జలపాతం



మండపేట- అలమూరు రోడ్డులో స్వాగతం పలికే ద్వారానికి కొత్త రంగులు

మండపేటకు మెరుపులు

రూ.13 లక్షలతో సుందరీకరణ


మండపేట, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): పట్టణ సుందరీకరణలో భాగంగా మండపేట మున్సిపాల్టీలో రూ.13 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టారు. మున్సిపల్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో శరవేగంగా పనులు సాగుతున్నాయి. పట్టణంలో గత టీడీపీ పాలకవర్గం ఉండగా మండపేట అలమూరు రోడ్డులో నిర్మించిన పట్టణ స్వాగత ద్వారానికి చాలాకాలం తర్వాత రంగులు వేస్తున్నారు. అలాగే అక్కడే ఐలవ్ మండపేట పేరుతో ల్యాన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే పట్టణంలో ఉన్న సెంట్రల్ డివైడర్‌లో రెండుచోట్ల పాడైన వాటర్ ఫౌంటైన్‌లను తొలగించి అక్కడ వాటర్ ఫౌంటైన్‌లను తిరిగి నిర్మించారు. వాటితోపాటు పట్టణంలో పెద్దకాల్వ వద్ద ఉన్న స్వాగత ద్వారానికి రంగులు వేసే పనులు కూడా జరుగుతున్నాయి. ఈ పనులన్నింటినీ రూ.13 లక్షల వ్యయంతో చేపట్టామని మండపేట మున్సిపల్ డీఈఈ శ్రీనివాస్ తెలియజేశారు.

ఐలవ్ మండపేట ఏర్పాటుచేసేందుకు సాగుతున్న నిర్మాణ పనులు




ఆదివారం ప్రత్యేకం

గోదారిలో.. తేలియాడుదాం!



ఊటి వెళదామా.. కొడైకెనాల్ వెళదామా.. కేరళ వెళదామా.. ఈ సీజన్‌లో పర్యాటక ప్రేమికులు ఆలోచించే ప్రదేశాలివీ.. ఒకసారి అలా ట్రిప్ వేసి ఇలా వచ్చేస్తారు.. అంత దూరం ఎందుకు దండగ.. ఒకసారి ఆలోచించు చూడు.. మన చుట్టూ ఎన్నో పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి నిండుగా... గోదావరి జిల్లా అంటే ప్రకృతి అందాలకు నెలవు.. ఒక పక్క గోదావరి.. మరో పక్క కేరళను తలపించే కోనసీమ కొబ్బరితోటలు.. రహదారులకు ఇరువైపులా గోదావరి కాలువలు.. కాకినాడలో సుదీర్ఘ సాగర తీరం.. ప్రఖ్యాత ఆలయాలు.. ప్రసిద్ధి చెందిన బౌద్ధారామాలు.. ఏజెన్సీలో అందమైన సుందర సోయగాలు.. పాపికొండల నడుమ గోదారి పరవళ్లు.. ఒకరకంగా చెప్పాలంటే గోదావరి జిల్లా అందాలు వర్ణించాలంటే మాటలు చాలవు. అటు ప్రఖ్యాత ద్రాక్షారామ, కోటిపల్లి, వాడపల్లి, అప్పన పల్లి, అంతర్వేది, మురమళ్ల, కుండలేశ్వరం, అయినవల్లి ఆలయాలు.. కట్టిపడేసే అంతర్వేది, ఓడలరేవు, పాసర్లపూడి, ఎస్.యానాం, చిరయానాం, చింతలమోరి తీర ప్రాంతాల అందాలు.. ఆదుర్రు బౌద్ధ స్థూపాలు, దిండి బోటుషికారు ఒకటేంటి కోనసీమ జిల్లా అందాలు ఎన్ని రోజు లు చూసినా తనివి తీరదు. ఇన్ని సహజసిద్ధ అందాలున్న జిల్లాకు ఇతర రాష్ట్రాల పర్యాటకుల తాకిడి అంతంత మాత్రమే.గత ప్రభుత్వ హయాంలో పర్యాటకం పడకేసింది. కూటమి ప్రభుత్వం గోదావరి జిల్లాలను పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు భారీ కార్యాచరణ చేపట్టింది.




- (కాకినాడ/రాజమహేంద్రవరం/అమలాపురం-ఆంధ్రజ్యోతి)

దిండి వెళితే.. తిరిగి రావాలనిపించదండి!

గోదావరిలో బోటుపై రాత్రి బస చేస్తూ నదిలోంచి వెన్నెలను చూస్తే ఆ మజాయే వేరు.. పర్యాటకులను అలరించేలా ప్రభుత్వం హౌస్ బోట్లను త్వరలో దించుతోంది. రోజంతా నదీ విహారంచేసి, రాత్రివేళల్లో గోదావరిలో బోటులోనే బస చేసేలా చేయబోతోంది. ఇందుకు కోనసీమ జిల్లా దిండి, పాపికొండల్లోను ఏపీటీడీసీ, ప్రైవేటు లగ్జరీ బోట్లను ప్రైవేటు సంస్థల ద్వారా అందుబాటులోకి తీసుకొస్తోంది. ప్రైవేటు కంపె నీల ద్వారా ఈ బోట్లను నడపనుంది. త్వరలో దిండి వద్ద లగ్జరీ హౌస్‌బోట్‌ను నడపనుంది. ప్రస్తుతం ఇక్కడ ఏపీటీడీసీవి రెండు హౌస్ బోట్లు ఉన్నాయి. ఇవి రాత్రివేళ రిసార్టుకు ఆను కుని గోదావరిలో ఉంచి పర్యాటకులకు బస సదుపాయం కల్పిస్తోంది. రెండు పడక గదులు ఉండే ఈ హౌస్ బోటులో నలుగురు పెద్దలు, నలుగురు పిల్లలతో గడిపేలా 12 గంటలకు రూ.12 వేలు, 24 గంటలకు రూ.15 వేలు వసూ లు చేస్తున్నట్టు మేనేజర్ మురళీధర్ చెప్పారు. దీనికి డిమాండ్ ఉండడంతో త్వరలో ఆరు వరకు లగ్జరీ బోట్లను ప్రవేశపెట్టబోతోంది. ఇందులో ఏపీటీడీసీవి రెండు, మిగిలినవి ప్రైవేటు బోట్లు. కాకినాడలో రూ.87 కోట్లతో తాజ్‌ఎస్వీఎస్ గ్రూపు భారీ లగ్జరీ హోటల్, కన్వెన్షన్ సెంటర్ రాబోతోంది. ఈ పెట్టుబడికి రాష్ట్ర కేబినెట్ శుక్రవారం ఆమోదం తెలిపింది.



ఎన్నెన్నో అందాలు..



పాములేరులోని జంగిల్ స్టార్ రిసార్ట్

(రంపచోడవరం-ఆంధ్రజ్యోతి) మన్యంలో పర్యాటకులకు తూర్పు కనుమల మీద మంచు దుప్పటి తెరుచుకుంటోంది. అల్లూరి జిల్లా మారేడుమిల్లి, చింతూరు మండలాల్లో జలపాతాలు, గుడిసలో పచ్చటి కార్పెట్ కమ్ముకున్న కొండల నడుమ సూర్యోదయాలు, రంప శివుడు, పింజరికొండ జలపాతం, వీటికి మించి పాపికొండల నడుమ గోదావరిపై విహారం ఇలా ఎన్నో పర్యాటక ప్రాంతాల సందర్శనకు శీతాకాలం అనువుగా ఉండడంతో పర్యాటకులు సందర్శనకు తరలివస్తున్నారు. చావడికోట కొండలు, మారేడుమిల్లికి సుమారు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న దుంపవలస జలపాతం ఆకట్టుకుంటున్నాయి. గుడిస స్థానంలో చావడికోటను ఎంచుకుంటున్నారు. మోతుగూడెం శివారు పొల్లూరు జలపాతం, మోతుగూడెంలో ఉన్న జల విద్యుత్ కేంద్రం, రిజర్వాయర్, పవర్ కెనాల్ అక్కడ ఉన్న పుష్ప షూటింగ్ స్పాట్‌కు పర్యాటకులు వెళుతున్నారు. రంపచోడవరంలో రంప శివాలయం పక్కనే ఉన్న జలపాతం, సీతపల్లి వాగు వద్ద ఉన్న విహార ప్రాంతం, మన్యం ప్రారంభంలోనే ఉన్న సీతపల్లి గడిబాపనమ్మ క్షేత్రం, టీటీడీ నిర్మించిన వేంకటేశ్వరస్వామి ఆలయం టెంపుల్ టూరిజంలో ఆకట్టుకుంటున్నాయి. పర్యాటక ప్రాంతాల సందర్శనలో బసకు వీలుగా మారేడుమిల్లి, మోతుగూడెం, రంపచోడవరం, అడ్డతీగల ప్రాంతాల్లో రిసార్టులు అనేకం ఉన్నాయి.



వెన్నెల్లో గోదారి అందం..

రాజమహేంద్రవరం- కొవ్వూరు మధ్య అఖండ గోదావరిలో ఇక హౌస్ బోట్ల టూరిజం మొదలుకానుంది. ప్రభుత్వం మూడు హౌస్ బోట్లను మంజూరు చేసింది. రాజమహేంద్రవరం పుష్కర ఘాట్‌లో ఒకటి,సరస్వతీ ఘాట్‌లో ఒకటి, కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో ఒక బోటును ఆపరేట్ చేయనున్నారు. కొత్త సంవత్సరం నుంచే ఈ హౌస్‌బోట్ల షికారు మొదలవుతుందనే అంచనా. గోదావరి వరదల నేపథ్యంలో మూడు నెలల పాటు నిలిచిపోయిన పాపికొండలు విహారయాత్ర తిరిగి ప్రారంభమైంది.

- ఆహా..అందాల గోదారి
- పర్యాటక ప్రోత్సాహానికి కసరత్తు
- కేరళ తరహాలో హోంస్టేలు
- కోనసీమ, తూర్పున ఇళ్లు గుర్తింపు
- రాజమండ్రి, కోనసీమలో హౌస్‌బోట్లు
- కాకినాడలో లగ్జరీ హోటల్‌కు ఓకే



వస్తోంది.. హోంస్టే!

పర్యాటకుల కోసం కేరళ తరహాలో ఇక్కడా హోంస్టే త్వరలో అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పర్యాటకులకు బస, కోనసీమ రుచులతో భోజనానికి రోజుకు రూ.700 నుంచి రూ.1,300 మాత్రమే ఖర్చయ్యేలా ప్రణాళిక సిద్ధం చేస్తోంది. డ్వాక్రా మహిళలను హోంస్టే పథకానికి సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం జిల్లాలో 20 హోంస్టే ఇళ్లు గుర్తించారు. తూర్పుపాలెం, పడమటిపాలెం, మల్కిపురం, లక్కవరం, కేశనపల్లి ఒక్కో ఇళ్లు.. దిండిలో నాలుగు, అంతర్వేదిపాలెం నాలుగు, సోంపల్లి ఐదు, అప్పన్నపల్లి, ఆదుర్రులో ఒకటి చొప్పున ఇళ్లు ఇవ్వడానికి అంగీకారం కుదిరింది.పర్యాటకులకు గైడ్‌లుగా రాజోలు నియోజకవర్గం నుంచి ఏడుగురు, కోనసీమ రుచులు వండేందుకు 26 మంది ముందుకు వచ్చారు. తూర్పు గోదావరి జిల్లాలో 100 ఇళ్లను హోంస్టేలుగా గుర్తించారు. ఇవన్నీ కడియం, రాజానగరం, కోరుకొండ, గోకవరం, కొవ్వూరు, తాళ్లపూడి, నిడదవోలు పరిధిలో ఉన్నాయి.



విజయవాడలో జరిగిన విదేశీ వలసదారుల సదస్సుకు హాజరైన డీఆర్వో మాధవి, ఇతర అధికారులు

విదేశీ వలసదారులపై రాష్ట్రస్థాయి సదస్సుకు డీఆర్వో హాజరు

అమలాపురం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): వలసదారుల సంక్షేమం, సురక్షిత, చట్టబద్ధ వలసలపై రాష్ట్రస్థాయి అవగాహన సమావేశం విజయవాడలో జరిగింది. ఏపీ ప్రభుత్వం, కేంద్ర విదేశాంగ మంత్రిత్వశాఖల సంయుక్త ఆధ్వర్యంతోపాటు ఏపీ నాన్ రెసిడెన్షియల్ సొసైటీ సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో సేఫ్ అండ్ లీగల్ మైగ్రేషన్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ ఓవర్సీస్ ఇండియన్స్ అనే అంశంపై ప్రత్యేక సమావేశం జరిగింది. కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశాల మేరకు డీఆర్వో, సెంటర్ ఫర్ మైగ్రేషన్ నోడల్ అధికారి కె.మాధవి, వికాస పీడీ కె.లచ్చారావు, మేనేజర్ గోళ్ల రమేష్‌తోపాటు పలువురు ఈ బృందంలో సమావేశానికి హాజరయ్యారు. ముఖ్యంగా వలసదారుల ఫిర్యాదుల పరిష్కారానికి చేపట్టిన చర్యలను వివరించారు. చట్టవిరుద్ధ వలసలను అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతోపాటు విదేశాల్లో ఉపాధి కోసం వెళ్లి మోసపోయిన మహిళలు, ఏజెంట్ల మోసాల వల్ల ఇబ్బంది పడుతున్నవారి వివరాలను సమావేశంలో వివరించారు. పాస్‌పోర్టు సేవలను సమర్థవంతంగా అందించే విధానాలతోపాటు పోలీసు వెరిఫికేషన్ మరింత సులభతరం చేసే చర్యలను ప్రస్తావించారు. నైపుణ్యాభివృద్ధి, వలస కార్మికుల సంక్షేమం, వాణిజ్య అవకాశాలు, ప్రవాస భారతీయులతో అనుసంధానం వంటి అంశాలపై సభకు హాజరైనవారు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి వెళ్లిన కడియాల సత్తిబాబు, ఎస్కే. సత్య, దుర్గ పాల్గొన్నారు.



అంగరలో చేనేత కార్మికులకు నిమ్మరసం ఇచ్చి విరమింపజేస్తున్న మంత్రి సుభాష్, ఎమ్మెల్యే వేగుళ్ల

చేనేతకు పూర్వవైభవం తీసుకువస్తా : మంత్రి సుభాష్

కపిలేశ్వరపురం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) చేనేతకు పూర్వవైభవం తీసుకువస్తానని కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం మండలంలోని శ్రీగణపతి చేనేత సహకార సంఘం వద్ద ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.4 కోట్ల బకాయిల విడుదల కోసం గత 14 రోజులుగా చేనేత కార్మికులు చేస్తున్న దీక్షా శిబిరాన్ని మంత్రి సుభాష్, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు సందర్శించారు. ఈనెలాఖరునాటికల్లా చేనేత కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిల విడుదలకు పరిష్కార మార్గం చూపుతామని మంత్రి హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో చేనేత సంఘాలకు ఇవ్వాల్సిన బకాయిలు నేడు ఎన్డీఏ ప్రభుత్వానికి గుదిబండగా మారిందని ఆరోపించారు. కార్మికశాఖామంత్రిగా కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి విడుదలయ్యేలా చూస్తానన్నారు. మగ్గంనేత కార్మికులకు ఏడాదికి రూ.25 వేలు ఇచ్చిన హామీని డిసెంబరు నెలాఖరుకల్లా అమలుచేయనున్నట్టు చెప్పారు. దీంతో చేనేత కార్మికులు దీక్ష విరమించేందుకు అంగీకరించడంతో వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. అలాగే దీక్షా శిబిరాన్ని విజయనగరం జోనల్ ఆర్టీసీ మాజీ చైర్మన్ నెక్కంటి బాలకృష్ణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, ఛాత్రాతి జానకిరామయ్య, కోన సత్యనారాయణ, నామాల శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు.



అమలాపురంలో శనివారం మోటారు వాహనాల డీలర్లతో సమావేశమైన డీటీవో శ్రీనివాస్

16న జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ర్యాలీలో పాల్గొనండి : డీటీవో

అమలాపురం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని అమలుచేసి విజయవంతం చేయాలని జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక ఆర్టీఏ కార్యాలయంలో శనివారం వివిధ వాహన సంస్థల డీలర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జీఎస్టీ విధానంలో ఒనగూరే ప్రయోజనాలు ప్రతీ వినియోగదారునికి అర్థమయ్యేలా వివరించడంతో పాటు ధరల పట్టికను ప్రదర్శించాలని, తగ్గింపు తర్వాత కొనుగోలుదారునికి ఆదా అయ్యే సొమ్ము తదితర అంశాలతో బ్యానర్లు ప్రదర్శించాలని డీటీవో సూచించారు. ఈనెల 14 నుంచి 18 వరకు ఏర్పాటుచేసే స్టాల్స్ వద్ద ప్రతీ మోటారు వాహనాల డీలరు నూతన వాహనాలను అమ్మకం నిమిత్తం ఉంచాలని, 16న ప్రారంభమయ్యే సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ర్యాలీలో అన్నిరకాల నూతన వాహనాలతో డీలర్లు పాల్గొనాలని విజ్ఞప్తిచేశారు. వివిధ షోరూమ్‌ల ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

బాణసంచా తయారీ కేంద్రంలో నిబంధనలు తప్పనిసరి



వాడ్రేవుపల్లిలో బాణసంచా తయారీ కేంద్రంలో నిర్వాహకుడితో మాట్లాడుతున్న ఆర్డీవో పి.శ్రీకర్, అగ్నిమాపక జిల్లా అధికారి పార్థసారథి

- వాడ్రేవుపల్లిలో తయారీ కేంద్రాన్ని తాత్కాలికంగా నిలుపుదల చేయాలి
- ఆర్డీవో పి.శ్రీకర్, అగ్నిమాపక జిల్లా అధికారి పార్థసారథి

పి.గన్నవరం,అక్టోబరు11(ఆంధ్రజ్యోతి): బాణసంచా తయారీ కేంద్రాలు, విక్రయ కేంద్రాల వద్ద నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అగ్నిమాపక జిల్లా అధికారి పార్థసారథి, ఆర్డీవో పి.శ్రీకర్ సూచించారు. వాడ్రేవుపల్లిలో బాణసంచా తయారీ కేంద్రాన్ని శనివారం తహశీల్దార్ పి. శ్రీపల్లవితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాడ్రేవుపల్లిలో నిబంధనలకు అనుగుణంగా బాణసంచా తయారీ కేంద్రం లేదన్నారు. నిబంధనలు పూర్తిస్థాయిలో పాటిస్తేనే లైసెన్స్ పునరుద్ధరించడం జరుగుతుందని చెప్పారు. అప్పటివరకు ఏవిధమైన మందుగుండు సామగ్రిని తయారు చేయొద్దని నిర్వాహకుడికి సూచించారు. తయారీ కేంద్రాల వద్ద నీళ్లట్యాంకు తప్పనిసరిగా ఉండాలన్నారు. చిన్న పిల్లలు ఆయా పరిసరాలకు రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రభుత్వ నిబంధనుసరించి తయారీ కేంద్రం గ్రామానికి దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా తయారీ కేంద్రాల్లో పనిచేసే కార్మికులకు తప్పనిసరిగా బీమా సౌకర్యం కల్పించాలని జిల్లా లేబర్ అధికారి నాగలక్ష్మి స్పష్టంచేశారు. అనంతరం స్థానిక రెవెన్యూ, పోలీసు సిబ్బందితో కలిసి బాణసంచా తయారీ కేంద్రం పరిసరాలను పరిశీలించారు. తనిఖీల్లో కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్, సీఐ ఆర్.భీమరాజు, ఎస్ఐ బి.శివకృష్ణ, ఆర్ఐ డాంఘే పాల్గొన్నారు.



రావులపాలెంలో వాహనాలు తనిఖీ చేస్తున్న రవాణాశాఖాధికారులు

ఎన్‌హెచ్‌పై వాహనాల తనిఖీ

రికార్డులు సక్రమంగా లేని ట్రావెల్ బస్సులకు జరిమానా

రావులపాలెం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): రికార్డులు సక్రమంగా లేని ప్రైవేటు ట్రావెల్ బస్సులకు రవాణాశాఖాధికారులు ఫైన్లు విధించారు. రావులపాలెం మండలం ఈతకోట టోల్‌ప్లాజా సమీపంలోని జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జిల్లా రవాణాశాఖాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 21 ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై కేసులు నమోదుచేసి రూ.50 వేలు ఫైన్లు విధించినట్టు అధికారులు తెలిపారు.

అద్వితీయంగా..



విద్యుద్దీపాలంకరణలో ఆలయ ప్రాంగణం


కొలువుతీరిన ఉత్సవమూర్తులు

- రెండో రోజు ఘనంగా బ్రహ్మోత్సవం
- ఆకట్టుకున్న ఫల,పుష్ప అలంకరణ
- వాడపల్లికి పోటెత్తిన భక్తజనం
- భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు
- హంస వాహనంపై ఊరేగిన స్వామి
- మారుమ్రోగిన గోవింద న్మామస్మరణ
- కిటకిటలాడిన తిరుమాఢవీధులు

ఆత్రేయపురం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): గోవిందా.. గోవిందా న్మామస్మరణలతో వాడపల్లి మారుమ్రోగింది.. కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి 13వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రెండో రోజు భక్తజనం పోటెత్తారు. వేకుమజామునే స్వామి వారికి నీరాజన మంత్రపుష్పం, ఐశ్వర్యలక్ష్మీహోమం, భాలబోగం తదితర కార్యక్రమాలను, శాస్త్రోక్తంగా నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారి తీరువీధుల్లో ఏడు ప్రదక్షిణలు నిర్వహించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాన్ని ఫల పుష్పాలతో సర్వాంగ, సుందరంగా అలం కరించారు. వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం ఖండవిల్లి రాజేశ్వరవరప్రసాదాచార్యులు బ్రహ్మత్వంలో వేదపండితులు, అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామికి బ్రహ్మోత్సవ పూజలు ఘనంగా నిర్వహించారు. వసంత మండపంలో ఫలపుష్పాలతో అలంకరించిన వేదిక వద్దకు స్వామి వారిని తీసుకువచ్చి సంకల్పం, విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, సప్తకలశారాధన, అభిషేకం, ప్రధాన హోమాలు నిర్వహించా రు. వివిధ రకాల పుష్పాలతో శ్రీవారికి మహాపుష్పయాగం అత్యంత ఘనంగా చేశారు. అశేష భక్తజనం శ్రీపుష్పోత్సవాన్ని తిలకించి మంత్రముగ్ధులయ్యారు. అనంతరం సాయంత్రం ప్రధాన హోమాలు నిర్వహించి సహస్ర దీపాలంకరణ సేవ వైభవంగా నిర్వహించారు. రాత్రి 7 గంటకు సరస్వతి అలంకరణలో శ్రీవారు హంస వాహనంపై విహరించి భక్తులకు అభయ హస్తం అందించారు. తిరువీధుల్లో విద్యుద్దీపాలు,మేళతాళ మంగళవాయిద్యాలు, భక్తజన గోవిందనామస్మరణల నడుమ హంస వాహన సేవ కన్ను ల పండువగా నిర్వహించారు. కేరళ వాయిద్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.శంఖుచక్ర నామాలతో ఏర్పాటు చేసిన ఫొటోషూట్ వద్ద భక్తులు సందడి చేశారు.కొత్తపేట ఆర్డీవో శ్రీకర్ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. చైర్మన్ ముదునూరి వెంకట్రాజు, ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. బ్రహ్మోత్సవాలు రెండో రోజు శనివారం వేలాదిగా భక్తులు వచ్చారు. చైర్మన్, ఈవో దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు.

ఒక్కరోజు.. రూ.55.91 లక్షలు

వివిధ సేవల ద్వారా స్వామి వారి ఒక్కరోజు ఆదాయం రూ.55.91 లక్షలు లభించినట్టు ఉపకమీషనరు నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. భారీ క్యూలైన్ల స్వామివారిని దర్శించుకున్న భక్తులు తులభారాలు, కానుకలు సమర్పించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. అనంతరం రాత్రి వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.


ఉత్సవమూర్తులకు అభిషేకం


ఫల, పుష్పాలతో అలంకరించిన ఆలయ ప్రాంగణం

ఆలయానికి పోటెత్తిన భక్తజనం

భక్తులకు 21 వేల మొక్కలు

లక్షతులసీ, ఉసిరి, మారేడు మొక్కల వితరణ య జ్ఞంలో భాగంగా శనివారం పశ్చిమగోదావరి జిల్లా గణపవరం మండలం అర్ధవరానికి చెందిన పెన్మెత్స ఆదినారాయణరాజు-నాగవల్లి దంపతులు 21 వేల తులసి, ఉసిరి, మారేడు మొక్కలను భక్తులకు వితరణ చేశారు.లక్ష మొక్కల పంపిణీలో భాగంగా ఇప్పటి వర కూ 54 వేల మొక్కలు వితరణ చేసినట్టు తెలిపారు. మొక్కల విశిష్టతను భక్తులకు వివరించారు.


స్వామికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఆలయ చైర్మన్, కమిషనర్ దంపతులు


ఆలయంలో శంఖుచక్రాలు



క్షీరాధివాసం



బిక్కవోలు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): బలభద్రపురంలో నిర్మించిన శివాలయంలో ప్రతిష్టించే ద్వాదశ జ్యోతిర్లింగాలు,అష్టాదశ శక్తిపీఠ దేవతామూర్తులను శుక్రవారం రాత్రి క్షీరాధివాసంలో ఉంచారు. గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలోని వరాహమూర్తి ఎదురుగా ఉన్న కోనేరులో ఉంచగా భక్తులు వాటిపై పాలు పోయడానికి పోటీపడ్డారు. దేవతామూర్తుల కు శనివారం ఉదయం గణపతిపూజ,గోపూజ, మండపారాధన, వేదపారాయణ కార్యక్రమాలు నిర్వహించి ధాన్యాధివాసంలో ఉంచారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మల్లిడి గంగారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.


కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి కార్తీకమాసోత్సవాలపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమీక్ష

2న నరసన్న గిరి ప్రదక్షణ

కోరుకొండ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కార్తీక మాస శుద్ధ ద్వాదశి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేలా తగిన ఏర్పాట్లు చేయాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సూచించారు. కార్తీక మాసం పురస్కరించుకుని కోరుకొండ దేవాలయంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి, ఇతర అధికారులు, వివిధ శాఖల అధికారులతో శనివారం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమీక్షించారు. కార్తీక మాసంలో నవంబర్ 2వ తేదీ క్షీరాబ్ది ద్వాదశి రోజున గిరి ప్రదిక్షణ, తెప్పోత్సవం కార్యక్రమాలకు ఎలాంటి లోటూ పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్తీక శుద్ధ ద్వాదశి (క్షీరాబ్ది ద్వాదశి) రోజున సాయంత్రం 5 గంటల నుంచి స్వామి వారి విగ్రహాలను పల్లకీపై ఊరేగించి గిరి ప్రదక్షణ అనంతరం కోనేరు వద్ద తెప్పోత్సవం చేస్తారన్నారు. వైదిక కార్యక్రమం నిర్ణీత సమయానికి తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. ఏ విధమైన అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్, అగ్నిమాపక అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెప్పోత్సవం విజయవంతం కావడానికి వీలుగా కోనేరులో నీరు నిలిచేలా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్తీక మాసోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు, లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ పరాసర రంగరాజ భట్టర్, ఎంపీడీవో పి.అశోక్‌కుమార్, తహశీల్దార్ సుస్వాగతం, సీఐ వై.సత్యకిషోర్, జనసేన కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, సర్పంచ్ కర్రి లక్ష్మిసరోజ వీరగణేష్, గోనగూడెం సర్పంచ్ రొంగల శ్రీనివాస్, జనసేన నాయకుడు దొర తదితరులు పాల్గొన్నారు.

బాలబాలాజీ స్వామికి ప్రత్యేక పూజలు


బాలబాలాజీ తొలిహారతి ఇస్తున్న దృశ్యం, దర్శనానికి బారులు తీరిన భక్తులు

మామిడికుదురు, అక్టోబరు11(ఆంధ్రజ్యోతి): అప్పనపల్లి బాలబాలాజీస్వామి దేవస్థానం శనివారం ఆశ్వయుజమాసం బహుళ పంచమి సందర్భంగా భక్తులతో పోటెత్తింది. వేకువజాము నుంచి భక్తులు స్వామివారి దర్శనానికి బారులు తీరారు. దేవస్థాన భక్తుల రద్దీతో కిటకిటలాడింది. స్వామివారికి వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు సుప్రభాత సేవ నిర్వహించి ఘనంగా తొలిహారతి ఇచ్చారు. దేవస్థానంలో నిర్వహించే నిత్యకల్యాణంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణరాజు ఏర్పాట్లు చేశారు.

తొలి తిరుపతికి పోటెత్తిన భక్తులు


ప్రత్యేక అలంకరణలో శృంగారవల్లభస్వామి

పెద్దాపురం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని తొలి తిరుపతి శృంగారవల్లభస్వామి క్షేత్రానికి శనివారం సుమారు 8వేల మందికి పైగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రూ.3,02,691 ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో వడ్డి శ్రీనివాసరావు తెలిపారు.

తీరప్రాంత కాలుష్య నివారణకు పకడ్బందీ ప్రణాళిక

- ఉప్పాడ ప్రాంతంలో పరిస్థితులపై సమగ్ర అధ్యయనం
- పరిశ్రమల్లో తక్షణం పొల్యూషన్ ఆడిట్
- మత్స్యకారుల సమస్యలకు 100రోజుల ప్రణాళికతో పరిష్కారం
- కాకినాడ జిల్లాలో తీసుకునే చర్యలు దేశానికే మోడల్
- అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష


అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

పిఠాపురం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): పిఠాపురం నియోజకవర్గంలోని తీరప్రాంతంతో పాటు కాకినాడ జిల్లాలోని పారిశ్రామిక కాలుష్యం, నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఉప్పాడ తీరప్రాంతంలో కాలుష్యం తదితర అంశాలపై అక్కడ మత్స్యకారులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో అక్కడ పరిస్థితులపై సమగ్ర అధ్యయనం నిర్వహించి నివేదిక అందజేయాలని సూచించారు. సమస్య ఉందని గుర్తించిన పరిశ్రమల్లో పొల్యూషన్ ఆడిట్ నిర్వహించాలని తెలిపారు. మత్స్యకారులు లేవనెత్తిన సమస్యల పరిష్కారం కోసం 100రోజులు ప్రణాళికతో రోడ్ మ్యాప్ సిద్ధం చేయాలని ఆదేశించారు. కాకినాడ జిల్లాలో కాలుష్య నివారణకు తీసుకునే చర్యలు దేశానికే మోడల్ ఉండే విధంగా చూడాలని చెప్పారు. కాకినాడలో చేపట్టిన మత్స్యకారుల మాటామంతి కార్యక్రమంలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, పారిశ్రామిక, తీర ప్రాంత కాలుష్యం తదితర అంశాలపై మంగళగిరిలోని క్యాంపుకార్యాలయంలో శనివారం కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాకినాడజిల్లా కలెక్టర్ సగిలి షాన్‌మోహన్, ఎస్పీ బిందుమాధవ్, ఇతర అధికారులు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. రాష్ట్రం పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో కొత్తగా పరిశ్రమలు వస్తున్నాయి. అదే సమయంలో వీటిపై ప్రజల్లో సందేహాలు, ఆందోళనలు నెలకొన్నాయని పవన్ తెలిపారు. తీరప్రాంత పరిశ్రమలు నుంచి విడుదలయ్యే వ్యర్థాలు తమ జీవనోపాధి దెబ్బతీస్తున్నాయనే ఆందోళనలు మత్స్యకారుల్లో ఉన్నాయని, అదే ఉప్పాడ తీరప్రాంత గ్రామాల మత్స్యకారులు ఆందోళన చేయడానికి కారణమైందని చెప్పారు. పరిశ్రమలు నుంచి రసాయినిక పదార్థాలు నేరుగా సముద్రంలో కలుస్తున్నాయని, అందువల్లనే మత్స్య సంపద దెబ్బతింటోందని కాకినాడలో జరిగిన సమావేశంలో మత్స్యకారులు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. మత్స్యకారుల్లో వ్యక్తమవుతున్న ఆందోళన, వారి సందేహాల నేపథ్యంలో వారి సూచనల మేరకు ఆయా పరిశ్రమల్లో తక్షణం పొల్యూషన్ ఆడిట్ నిర్వహించాలనిఆదేశించారు. పరిశ్రమలు వలన సముద్ర జలాలు ఏమేర కాలుష్యం అవుతున్నాయి, జల, వాయు కాలుష్యం ఎంత అనే అంశంపై అధ్యయనం చేపట్టి నివేదిక రూపొందించాలని సూచించారు. ఎప్పటికప్పుడు పొల్యూషన్ ఆడిట్ నిర్వహించడం ద్వారా గుర్తించిన లోపాలు, కాలుష్య కారకాలను సరిచేసుకునే విధంగా పరిశ్రమలను ఆదేశించాలన్నారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారం, కాలుష్య నియంత్రణపై పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు అధికారులు ఇతర శాఖలతో సమన్వయం చేసుకుని 100రోజుల్లో పూర్తిస్థాయి రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇందులో ఎటువంటి జాప్యం జరుగరాదని స్పష్టం చేశారు. పారిశ్రామికవర్గాలు తమ పరిశ్రమల ద్వారా వచ్చే కాలుష్యాన్ని తగ్గించుకునే విషయంపై దృష్టిసారించాలని సూచించారు. ఇప్పటికే పలు దేశాల్లో కాలుష్య నివారణపై అత్యాధునిక పద్ధతులు అవలంబిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సమావేశంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ కృష్ణయ్య, మెంబర్ సెక్రటరీ శరవణన్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎస్పీ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ

కాకినాడ క్రైం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కాకినాడ సబ్ డివిజన్, పెద్దాపురం సబ్ డివిజన్, ఏఆర్ టీమ్, హోంగార్డ్స్ టీమ్‌లకు కాకినాడ ఆర్ఎంసీలో గత వారం రోజులుగా జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌లు శనివారంతో ముగిశాయి. ఎస్పీ జి.బిందుమాధవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మ్యాచ్‌ల్లో ఏఆర్ టీమ్ విజేతగా నిలిచింది. లీగ్ మ్యాచ్‌లలో ప్రదర్శన ఆధారంగా కాకినాడ సబ్ డివిజన్ టీమ్ అలాగే ఏఆర్ టీమ్ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. అనంతరం శనివారం కాకినాడ ఆర్ఎంసీ గ్రౌండ్‌లో ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సా గింది. అద్భుత ప్రదర్శనతో ఏఆర్ టీమ్ విజేతగా నిలవగా, కాకినాడ సబ్‌డివిజన్ టీమ్ రన్నరప్‌గా నిలిచింది. అనంతరం ఎస్పీ విజేతలకు ట్రోఫీ, మెమెంటోలు, మెడల్స్‌ను అందజేశారు. అలాగే రన్నరప్ జట్టుకు కూడా మెడల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది నిత్యం శారీరక దృఢత్వం కలిగి ఉండడం తప్పనిసరన్నారు. క్రమం తప్పకుండా క్రీడా కార్యక్రమాల్లో పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఫిట్ ఇండియా స్ఫూర్తిని ప్రతిభింబించేలా భవిష్యత్‌లో మరిన్ని క్రీడా, ఆరోగ్య ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్.శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ కేవీ సత్యనారాయణ, ఏఆర్ డీఎస్పీ వి.శ్రీహరిరావు, పెద్దాపురం ఎస్‌డీపీవో డి.శ్రీహరిరాజు, వన్‌టౌన్ సీఐ ఎం.నాగదుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు మెడల్స్, మెమెంటోలు అందజేసిన ఎస్పీ బిందుమాధవ్

29వ రాష్ట్ర జూనియర్ సెపక్‌తక్రా

ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా జట్లు ఎంపిక


క్రీడాపోటీల ఎంపికలకు హాజరైన క్రీడాకారులు

కార్పొరేషన్(కాకినాడ), అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): బాపట్ల జిల్లా చీరాల డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో జరుగనున్న 29వ రాష్ట్ర జూనియర్ సెపక్‌తక్రా ఛాంపియన్‌షిప్ పోటీలకు శనివారం బాలురు, బాలికల రెగ్యులర్ ఈవెంట్ జిల్లా జట్లు ఎంపికకు డ్రా నిర్వహించారు. ఎంపికైన జిల్లా బాలురు, బాలికల జట్టుకు స్పోర్ట్స్ కిట్లు, ప్రయాణ ఖర్చులను జిల్లా అధ్యక్షుడి ప్రతిభ స్కూల్ కరస్పాండెంట్ ఎస్‌వీజీ ప్రకాష్ సహకారంతో ఏర్పాటుచేసినట్లు సెక్రటరీ కె.జాన్‌జోసెఫ్ తెలిపారు. జట్టు కోచ్ కె.శ్రీనివాస్, పీడీ ఎల్ జార్జి పాల్గొన్నారు.

భవిష్యత్‌లో ప్రతీరంగంలోనూ ఐవోటీ కీలకపాత్ర

- ఐవోటీపై శిక్షణాశిబిరం


వైస్ ప్రిన్సిపాల్ దీక్షితులతో శిక్షణా శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

జేఎన్టీయూకే, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): వర్శిటీలోని యూసీఈకే ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐవోటీ)పై మూడురోజుల పాటూ నిర్వహించే శిక్షణా శిబిరం శనివారం ప్రారంభమైంది. యూసీఈకే వైస్ ప్రిన్సిపాల్ జీవీఎస్ఆర్ దీక్షితులు ముఖ్యఅతిథిగా పాల్గొని శిక్షణా శిబిరంను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో ప్రతీరంగంలోనూ ఐవోటీ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. మొత్తం 80 మంది విద్యార్థులు 20 జట్లుగా శిక్షణలో పాల్గొన్నారు. ఈశిబిరానికి లీలాకుమారి కన్వీనర్‌గానూ, పుష్పలత సమన్వయకర్తగానూ వ్యవహరించగా విద్యార్థులకు ఐవోటీపై ప్రాక్టికల్ డిమానిస్ట్రేషన్లు నిర్వహించారు.


90వ సారి రక్తదానం చేస్తున్న డాక్టర్ బాదంబాలకృష్ణ

90వ సారి బాదంబాలకృష్ణ రక్తదానం

కాకినాడరూరల్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): కాకినాడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీమకుర్తి పాపారావు ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ హాల్లో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా సుమారు 100మంది రక్తదానం చేయగా తన పుట్టిన రోజు సందర్భంగా బాదం బాలకృష్ణ 90వ సారి రక్తదానం చేశారు. లయన్స్ పూర్వపు జిల్లా గవర్నర్లు ఈశ్వర్‌కుమార్, విశ్వేశ్వరరావు ఉపగవర్నర్లు శ్రీనివాస్, ఉమామహేశ్వరరావు, ప్రాజెక్టు చైర్మన్ ఎం.వెంకటరమణ, కోచైర్మన్లు గణేష్, మురళీకృష్ణ పాల్గొన్నారు.

నేడు మంత్రి నిమ్మల పర్యటన

సామర్లకోట, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు నేడు ఆదివారం పెద్దాపురం ఏడీబీ రోడ్డులోని వాలు తిమ్మాపురంలో పారిశ్రామికవేత్త మట్టే శ్రీనివాసు కుమారుడు ఆదిత్యకృష్ణ వివాహ రిసెప్షన్ నిమిత్తం హాజరుకానున్నారు. అనంతరం సాయంత్రం 4 గంటల వరకూ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఏర్పాటుచేసిన అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి రామానాయుడు పాల్గొంటారు. అనంతరం మంత్రి రాజమహేంద్రవరంలో శెట్టిబలిజ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని సమాచార కార్యాలయ ఉపసంచాలకుడు డి.నాగార్జున ఒక ప్రకటనలో తెలిపారు.

యానాంలో దారుణ హత్య

- వ్యక్తిని 10 సార్లు కత్తితో పొడిచి నిందితుడు పరారీ
- ప్రతీకార హత్యగా భావిస్తున్న పోలీసులు

యానాం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): యానాం నడిరోడ్డులో దారుణ హత్య జరిగింది. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. కాకినాడ జిల్లా కాజులూరు మండలానికి చెందిన తిప్పిరిశెట్టి నారాయణస్వామి (33) హత్యకు గురయ్యాడు. వివరాల ప్రకారం.. యానాం గోపాల్ నగర్‌కు చెందిన మోకా వెంకటేశ్వరావు(57)ను కాజులూరు మండలానికి చెందిన చీటీల వ్యాపారి తిప్పిరిశెట్టి నారాయణస్వామి ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో 2022 మార్చి 12న మోకా వెంకటేశ్వరావు ఇంటికొచ్చి విచక్షణా రహితంగా దాడి చేయడంతో యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ కేసులో పోలీసులు నారాయణస్వామిని అదుపులోకి తీసుకుని పుదుచ్చేరి జైలుకు తరలించారు. సుమారు మూడేళ్ల పాటు పుదుచ్చేరి జైల్లో ఉన్న నారాయాణస్వామికి బెయిల్ రావడంతో గత కొన్నిరోజులుగా ప్రతి రోజూ యానాం పోలీస్‌స్టేషన్‌ల్లో సంతకం చేస్తున్నాడు. నారాయణస్వామి యానాం రావడాన్ని గమంచిన మోకా వెంకటేశ్వరావు తనయుడు నారాయణస్వామిని హత్య చేయడానికి పథకం వేశాడు. శనివారం సాయంత్రం యానాంలో సినిమా థియేటర్ ఎదురుగా నారాయణస్వామిని విచక్షణా రహితంగా కత్తితో 10సార్లు పైగా పొడిచి ఆనంద్ పరారయ్యాడు. రక్తపు మడుగులో కొనఊపిరితో ఉన్న నారాయణస్వామిని స్థానికులు, సమీపంలో ఉన్న పోలీసులు ఆటోలో యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు. తన తండ్రిని హత్య చేసినందుకే ఆనంద్ ప్రతీకార హత్య చేసినట్టు పోలీసులు భావిస్తున్నారు. ఘటనా ప్రాంతాన్ని యానాం ఎస్పీ వరదరాజన్ పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ, పోలీసులు


హత్యకు గురైన నారాయణ స్వామి (ఫైల్)

యువతి ప్రేమించడంలేదని..
బ్లేడుతో గొంతు కోసుకున్న యువకుడు

అంబాజీపేటలో ఘటన

ఆసుపత్రికి తరలింపు

అంబాజీపేట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రేమ విషయమై యువతి నిరాకరించడంతో యువకుడు పీక కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అంబాజీపేట మండలం ఇరుసుమండ గ్రామానికి చెందిన ఎస్.పవన్ అనే యువకుడు అంబాజీపేటకు చెందిన ఓ యువతిని ప్రేమించాలని గత కొన్ని నెలలుగా కోరుతున్నాడు. ఆ యువతి అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో బీఎస్సీ నర్సింగ్ చదువుతూ అక్కడే పనిచేస్తుంది. అయితే ఆ యువతి శనివారం సాయంత్రం అంబాజీపేట బస్టాండ్‌కు వచ్చిన సమయంలో తన ప్రేమ విషయాన్ని ఆ యువకుడు ఆమెతో మాట్లాడాడు. అయితే ఆ యువతి నిరాకరించడంతో మనస్తాపానికి గురైన ఆ యువకుడు బస్టాండ్ వద్దే బ్లేడుతో గొంతు కోసుకున్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకుని పవన్‌ను వైద్యం నిమిత్తం అమలాపురం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

అంతర్వేదిలో ప్రముఖుల పూజలు

అంతర్వేది, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): నవ నారసింహ క్షేత్రాల్లో ఒకటైన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పలువురు ప్రముఖులు పూజలు నిర్వహించారు. సినీ నటుడు సునీల్ ఆలయానికి విచ్చేయగా అర్చకులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షిణ అనంతరం స్వామివారి అంతరాలయంలో స్వామిని దర్శించుకున్న సునీల్‌కు వేదపండితులు మహాదాశీర్వచనం అందించారు. అనంతరం అర్చకులు స్వామివారి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు. అలాగే ఆలయానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి టి.మాధవి కుటుంబ సమేతంగా విచ్చేశారు. వారికి ఆలయ అర్చకులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షిణ అనంతరం స్వామివారి అంతరాలయంలో దర్శనం చేసుకున్న వారికి వేద పండితులు మహదాశీర్వచనం అందజేశారు. అనంతరం స్వామివారి చిత్రపటం, ప్రసాదాన్ని ఆలయ సహాయ కమిషనర్ ఎంకేటీఎన్వీ ప్రసాద్ అందజేశారు. అలాగే ఆలయా నికి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం వైఖానస ఆగమ కమిటీ సలహాదారు అనంతశయాన దీక్షితులు విచ్చేశారు. ఆలయ అర్చకులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. స్వామిని దర్శించుకున్న ఆయనకు వేద పండితులు మహదాశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటం అందించినట్టు ఆలయ ఏసీ ప్రసాద్ తెలిపారు.


సినీ నటుడు సునీల్‌కు ప్రసాదం అందిస్తున్న అర్చకులు


తెలంగాణ హైకోర్టు జడ్జి మాధవికి చిత్రపటం అందజేస్తున్న ఏసీ ప్రసాద్


ఆలయంలో టీటీడీ వైఖానస ఆగమ కమిటీ సలహాదారు అనంతశయాన దీక్షితులు

ఉధృతంగా గోదావరి...
గండిపోశమ్మ దర్శనం తాత్కాలికంగా నిలుపుదల

దేవీపట్నం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలంలోని గొందూరు గ్రామంలో ఉన్న శ్రీ గండిపోశమ్మ అమ్మ వారి దర్శనాలు తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్టు ఆలయ అధికారి కె.వెంకటేశ్వరరావు తెలిపారు. అమ్మవారి ఆలయం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుందన్నారు. దర్శనానికి అనుమతించే తేదీ ప్రకటించే వరకు అమ్మవారి ఆలయ పరిసరాలకు ఎవరూ రావద్దని కోరారు.

రత్నగిరిపై హరిహరసదన్ కాటేజీకి రూ.5 లక్షల విరాళం

అన్నవరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): అన్నవరం దేవస్థానంలో సత్యగిరి కొండపై నిర్మితమైన హరిహరసదన్ కాటేజీకి ఒక గది డోనార్ స్కీం కింద శనివారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన కె.శ్రీనివాస్ రూ.5 లక్షలు విరాళంగా ఆలయ పీఆర్వో కృష్ణారావుకు అందజేశారు. దాతను ఆయన అభినందించి వారికి స్వామివారి ప్రసాదం, ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పించారు.


పీఆర్వో కృష్ణారావుకు విరాళం అందజేస్తున్న దాత

సత్యదేవుడి సన్నిధిలో ఉమ్మడి జిల్లా న్యాయమూర్తి ప్రత్యేక పూజలు

అన్నవరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధిలో శనివారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత కుటుంబసభ్యులతో స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ పీఆర్వో కృష్ణారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.


ఆలయంలో వేదాశీర్వచనం పొందుతున్న న్యాయమూర్తి సునీత

సత్యదేవుడికి వేడుకగా తిరుచ్చిసేవ

అన్నవరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): సత్యదేవుడికి శనివారం తిరుచ్చిసేవ వేడుకగా జరిగింది. ఉదయం 10గంటలకు స్వామి, అమ్మవార్లను ప్రధానాలయం నుంచి తిరుచ్చివాహనంపై తోడ్కొని తూర్పురాజగోపురం తీసుకునివచ్చారు. ప్రత్యేకపూజల అనంతరం బాజాభజంత్రీలు, మేళతాలాల నడుమ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. తర్వాత హారతులిచ్చి ప్రధానాలయానికి తీసుకెళ్లారు.


తిరుచ్చివాహనంపై విహరిస్తున్న స్వామి, అమ్మవార్లు

అక్రమంగా పశువుల తరలింపు
వాహనం స్వాధీనం

గొల్లప్రోలురూరల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): పశువులను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 216వ జాతీయ రహదారి కాకినాడ జిల్లా చేబ్రోలు జంక్షన్ వద్ద గొల్లప్రోలు ఎస్ఐ ఎన్.రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం తనిఖీలు నిర్వహించారు. పిఠాపురం నుంచి తునికి బొలెరో వాహనంలో తరలిస్తున్న ఐదు పశువులను గుర్తించి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. కరప మండలం అరటకట్టకి చెందిన డ్రైవర్ సత్తి శివరామకృష్ణను అరెస్టు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

పంటబోదెలో పడి వ్యక్తి మృతి

ఉండ్రాజవరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలంలోని తాడిపర్రు గ్రామానికి చెందిన కోడూరి వెంకట్రావు (66) ప్రమాదవశాత్తు రోడ్డుపక్కన పంటబోదెలో పడి మృతి చెందినట్టు ఎస్ఐ డి.రవికుమార్ శనివారం తెలిపారు. వెంకట్రావు గురువారం మధ్యాహ్నం తాడిపర్రు నుంచి తణుకుకు మోటార్ సైకిల్‌పై వెళ్లాడు. రాత్రి తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువులు పలుచోట్ల వెతికారు. ఆచూకీ లభ్యం కాకపోవడంతో శనివారం వెంకట్రావు అల్లుడు అక్కిన బాపిరాజు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఉండ్రాజవరం నుంచి తాడిపర్రు వెళ్లే రోడ్డుపక్కన పంటబోదెలో దుర్వాసన వస్తుందని పక్కచేను రైతు బోదెలో చూడగా వెంకట్రావు మృతదేహం కనిపించింది. బాపిరాజు ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

మహిళను గాయపరిచిన వ్యక్తిపై కేసు

పెరవలి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం జాతీయ రహదారి ఖండవల్లి వద్ద మహిళపై వ్యక్తి దాడి చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తణుకు మండలం వేల్పూరుకు చెందిన బండారు పున్నమ్మ ఈ నెల 9న రాత్రి ఖండవల్లి వద్ద ఆటో కోసం నిల్చొని ఉండగా గుర్తు తెలియని వ్యక్తి వచ్చి ఆమెతో గొడవపడి జుట్టుపట్టుకుని చాకుతో గాయపర్చాడు. దీంతో ఆమె గట్టిగా కేకలు వేయడంతో అక్కడి నుంచి పారిపోయాడు. తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పున్నమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

హుస్సేన్‌పురంలో చోరీ

సామర్లకోట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోట మండలం హుస్సేన్‌పురం గ్రామ కెనాల్ రోడ్డులో నిత్యావసర వస్తువులు విక్రయించే రెండు దుకాణాల ఇనుప తలుపులు పెకిలించి సామగ్రిని దొంగలు చోరీ చేశారని దుకాణ యజమానులు పుప్పాల వెంకట్రావు, ఆశపు కృష్ణ సామర్లకోట పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. వెంకట్రావు దుకాణంలో సుమారు రూ.1.30 లక్షల విలువైన నిత్యావసరాల సరుకులు, కృష్ణ దుకాణంలో సుమారు రూ.70 వేల విలువైన నిత్యావసరాల సరుకులు చోరీకి అయినట్టు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సామర్లకోట పోలీసులు పేర్కొన్నారు.

దోసకాయపల్లిలో ఘోర అగ్నిప్రమాదం

3 పాకలు, 2 గడ్డి వాములు దగ్ధం

40 మేకలు, ఒక గేదె దూడ సజీవదహనం




అగ్నిప్రమాదంలో కాలి బూడిదైన ఇళ్లు, కాలిపోయిన మేకలు

కోరుకొండ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం దోసకాయపల్లిలో శనివారం ఘోర అగ్నిప్రమాదం జరిగింది. జుత్తుక రామలక్ష్మికి చెందిన 2పాకలు కాలిపోగా వాటిలో ఉన్న 40 మేకలు, ఒక గేదె దూడ సజీవ దహనం అయ్యాయి. అదే విధంగా గరికపాటి సత్తిబాబుకు చెందిన మరొక పాక, పుట్టా శ్రీనుకు చెందిన మూడు గడ్డివాములు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఉదయం 10.30గంటల సమయంలో జుత్తుక రామలక్ష్మి, గరికపాటి సత్తిబాబు పశువుల మేత కోసం గడ్డి కోయడానికి పొలానికి వెళ్లారు. అయితే రామలక్ష్మి కూతురు ఇంట్లో టీవీ చూస్తుండగా ఒక్కసారిగా పొగలు వ్యాపించడంతో బయటకు పరుగులు తీసింది. ముందుగా పాకల నుంచి గడ్డివాములకు మంటలు అంటుకున్నాయి. ఒక పాకలో మేకలన్నీ కట్టేసి ఉండటం వల్ల అవి తప్పించుకోవడానికి వీలు లేకుండా సజీవ దహనం అయ్యాయి. ప్రమాదానికి కారణం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అని కొందరు, గ్యాస్ సిలిండర్ పేలడం వల్ల ప్రమాదం జరిగి ఉండవచ్చని మరికొందరు చెప్తున్నారు. నష్టం భారీగా జరిగింది. కూలీ పని చేసుకుని మేకలు మేపుకుంటున్న రామలక్ష్మి కుటుంబం వీధినపడింది. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దంపతులు, సర్పంచ్ ధారా యశోదమ్మ, ధారా రాంబాబు, కూటమి నాయకులు, సీఐ సత్యకిషోర్ సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

గుంతలో దిగబడిన ఇసుక లారీ

అంతర్‌రాష్ట్ర రహదారిపై ట్రాఫిక్ జామ్



ఎటపాక, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): అల్లూరి జిల్లా ఎటపాక మండలం రాష్ట్ర సరిహద్దులోని భద్రాచలం-చర్ల అంతర్‌రాష్ట్ర ప్రధాన రహదారిపై చింతల గూడెం వద్ద ఇసుక లారీ గుంతలో దిగబడి పోయింది. ఈ ప్రధాన రహదారిపై ఇసుక లారీ అడ్డుగా మారడంతో వాహన రాకపోకలకు అంతరాయం కలిగి భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. శనివారం సాయంత్రం చర్ల వైపు నుంచి ఇసుక లోడ్‌తో భద్రాచలం వైపు వస్తున్న లారీ చింతల గూడెం ప్రధాన రహదారిపై ఉన్న గోతిలో కూరుకుపోయింది. దీంతో సుమారు 2 కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. రాత్రి 9 గంటలకు క్రేన్ సాయంతో లారీని తొలగించే ప్రయత్నం చేశారు.

అయినాపురంలో తాచుపాము హల్‌చల్

ముమ్మిడివరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం అయినాపురంలోని ఓ ఇంటి వంట గదిలోకి తాచుపాము దూరి హల్‌చల్ చేసింది. మట్ట శ్రీనివాస్ ఇంట్లోకి 4 అడుగుల పొడవుగుల గోధుమతాచు ప్రవేశించింది. స్నేక్ క్యాచర్ గణేష్‌వర్మకు సమాచారం అందించడంతో గణేష్‌వర్మ సంఘటనా స్థలానికి చేరుకుని పామును బంధించాడు. తాచుపామును జనసంచారంలేని సురక్షిత ప్రదేశం విడిచిపెట్టనున్నట్టు తెలిపారు.


పామును బంధిస్తున్న గణేష్‌వర్మ

అమలాపురం

అమలాపురం • ముమ్మిడివరం • పి.గన్నవరం • రాజోలు

ఫిజికల్ సైన్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాబులు



అమలాపురంటౌన్, అక్టోబరు11(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ సైన్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అమలాపురం పట్టణానికి చెందిన సరెళ్ల బాబులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడలోని యూటీఎఫ్ హోంలో శనివారం జరిగిన రాష్ట్రకార్యవర్గ సమావేశంలో బాబులును ఎన్నుకున్నారు.

సిద్ధివినాయకుని దర్శించిన హైకోర్టు జడ్జి



అయినవిల్లి, అక్టోబరు11(ఆంధ్రజ్యోతి): తెలంగాణా హైకోర్టు జడ్జి జేటీ మాధవి శనివారం కుటుంబ సమేతంగా అయినవిల్లి శ్రీవిఘ్నేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం దేవస్థానంలోని ఉపాలయాలను సందర్శించారు. అర్చకులు వేదాశీర్వచనం చేసి శేషవస్త్రంతో సత్కరించారు. స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను జడ్జి మాధవి దంపతులకు ఆలయ సిబ్బంది అందజేశారు.

కేశనపల్లికి 17న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రాక

● ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే దేవ

రాజోలు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): మలికిపురం మండలం కేశనపల్లి, రాజోలు మండలం ములికిపల్లిలో ఈనెల17న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పర్యటిస్తారని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ శనివారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మలికిపురం మండలం శంకరగుప్తం డ్రెయిన్ ముంపు వల్ల లక్ష కొబ్బరిచెట్లు చనిపోయ్యాయన్నారు. డ్రెయిన్ ముంపు వల్ల జరిగిన నష్టాన్ని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పరిశీలిస్తారన్నారు. అనంతరంఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.3.21కోట్లతో చేపట్టే రాజోలు మండలం ములికిపల్లి సెంటర్ నుంచి కాట్రేనిపాడు కొడవ వరకు 4.4కిలోమీటర్ల రోడ్డుకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అనంతరం పల్లెపండుగ కార్యక్రమం నిర్వహించేందుకు ములికిపల్లి, వేగివారిపాలెంలో కూటమి నాయకులు, అధికారులతో కలిసి ఆయన పలు స్థలాలను పరిశీలించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తిరుగు ప్రయాణంలోహెలిప్యాడ్ స్థలం కోసం ములికిపల్లి, కడలి, తాటిపాక మఠంలో అనువైన స్థలాను ఎమ్మెల్యే దేవ పరిశీలించారు.కార్యక్రమంలో గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, సర్పంచ్ గిడుగు బుజ్జి, అడబాల సత్యరమేష్, దిరిశాల బాలాజీ, తాటిపాక సొసైటీ అధ్యక్షుడు గుండాబత్తుల తాతాజీ, వైస్ఎంపీపీ యింటిపల్లి ఆనందరాజు, సూరిశెట్టి శ్రీనివాస్, గిడుగు చంద్రశేఖర్, అడబాల చంటి, అనుచూరి పురుషోత్తం, చెల్లింగి జానకీరామయ్య, సోమిశెట్టి ప్రకాష్, కూటమి నాయకులు, తహశీల్దార్ సీహెచ్ భాస్కర్, పంచాయతీరాజ్‌శాఖ, ఆర్అండ్‌బీ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ములికిపల్లిలో స్థల పరిశీలన చేస్తున్న రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

బోధనలో మెళకువలు పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీయూ రాష్ట్ర మాజీ ఆర్థిక కార్యదర్శి సుబ్బరాజు

ముమ్మిడివరం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో విషయ సంగ్రహ సామర్థ్యంతో తగిన విధంగా ఉపాధ్యాయులు బోధన సాగించాలని ఎస్టీయూ రాష్ట్ర మాజీ ఆర్థిక కార్యదర్శి పి.సుబ్బరాజు పేర్కొన్నారు. ముమ్మిడివరం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ మండలశాఖ అధ్యక్షురాలు పి.హిమబిందు అధ్యక్షతన శనివారం జరిగిన విద్యా సదస్సు, సర్వసభ్య సమావేశంలో సుబ్బరాజు ముఖ్యఅతిథిగా మాట్లాడారు. బోధన ఎలా సాగిస్తే విద్యార్థులు అవగాహన చేసుకుంటారు అనే అంశంపై సుదీర్ఘంగా ఆయన ప్రసంగించారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తగ్గించాలని, పీఆర్సీ కమిషన్‌ను నియమించాలని, 30శాతం ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు పి.దొరబాబు, ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్.వల్లంరాజులు ఉపాధ్యాయుల సమస్యలపై ప్రసంగించారు. ఉపాధ్యాయులు బోధనలో పాటించాల్సిన మెళకువలను వివరించారు. కార్యక్రమంలో ఎన్.సత్యనారాయణ, ఎన్.శివప్రసాద్, ఎం.లక్ష్మణకుమార్, సీహెచ్ షైనరుబాబు, పి.వెంకటేశ్వరరాజు కె.వెంకటలక్ష్మి, ఎస్.శ్రీకర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎల్ఎంపీఎల్ టోర్నీ విజేత ముక్తేశ్వరం రాధే లెవెన్



ముక్తేశ్వరం రాధే లెవెన్ జట్టుకు షీల్డు, నగదు బహూకరిస్తున్న ఎస్ఐ రాజేష్, నాగులపల్లి రాజు

ఉప్పలగుప్తం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): గొల్లవిల్లి జడ్పీ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో జరిగిన నాగులపల్లి లక్ష్మీనారాయణ మెమోరియల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటు విజేతగా ముక్తేశ్వరం రాధే లెవెన్ జట్టు నిలిచింది. అమలాపురం జెర్సీ సెవెన్ జట్టు రన్నర్స్‌గా నిలిచింది. జనసేన నాయకుడు నాగులపల్లి రాజు నిర్వహణలో జరిగినటోర్నీలో 22జట్లు పాల్గొన్నాయి. విజయదశమికి ముందు ప్రారంభమైన ఈటోర్నమెంటు ఫైనల్ పోటీలు శనివారం జరిగాయి. ఉప్పలగుప్తం ఎస్ఐ సీహెచ్‌రాజేష్ బహుమతి ప్రదానంచేశారు. విన్నర్‌కు షీల్డు, రూ.20వేలు, రన్నర్‌కు షీల్డు, రూ.10వేలు అందించారు. బెస్ట్ ప్లేయర్ విజయభాస్కర్‌కు షీల్డు, క్రికెట్ బ్యాట్ బహూకరించారు. కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకుడు నాగులపల్లి రాజుతో పాటు సొసైటీ చైర్మన్ చిక్కం ఉమేష్, చిక్కం భీముడు, చిక్కం వెంకటకృష్ణ, కోడి శివ, అరిగెల నరేష్, చీకట్ల కిశోర్, హెచ్‌ఎం గోకరకొండ కనకదుర్గ, పీడీలు గొలకోటి ఫణీంద్రకుమార్, కామన మధు పాల్గొన్నారు.

ఐద్వా పోరాటాలతోనే మహిళలకు ప్రత్యేక చట్టాలు

● రాష్ట్ర నాయకురాలు పూర్ణ



ఐద్వా జిల్లాశాఖ నూతన కార్యవర్గంతో పూర్ణ

అమలాపురంటౌన్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పోరాటాల ఫలితంగానే మహిళల రక్షణకు ఎన్నో చట్టాలు సాధించామని ఐద్వారా రాష్ట్ర నాయకురాలు పూర్ణ పేర్కొన్నారు. అమలాపురంయూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ఐద్వా జిల్లా మహాసభలు శనివారం నిర్వహించారు. పూర్వ జిల్లా కోశాధికారి కందికట్ల గిరిజ ఐద్వా పతాకాన్ని ఆవిష్కరించి సభను ప్రారంభించారు. తొలుత కుడుపూడి రాఘవమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఐద్వా అధ్యక్ష, కార్యవర్గంగా జె.గిరిజసుధారాణి వ్యవహరించారు. ముఖ్య అతిథిగా పూర్ణ మాట్లాడుతూ మహిళలపై జరిగే హింసను అరికట్టడంతో పాటు కుటుంబాలను గుల్ల చేస్తున్న మద్యం, మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఐద్వా నిరంతర పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. మైక్రో ఫైనాన్స్ వ్యాపారాలకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. 1981లో ప్రారంభమైన ఐద్వా దేశంలోని అన్ని రాష్ట్రాలకు విస్తరించిందన్నారు. మహిళలకు ఆస్తి హక్కు, వరకట్న నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టం వంటి ఎన్నో చట్టాలను ఐద్వా పోరాటాల ఫలితంగానే సాధించామ న్నారు. ఈ నెల13,14,15 తేదీల్లో అనంతపురంలో జరిగే ఐద్వా రాష్ట్రమహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల హామీగా ఇచ్చిన ఆడబిడ్డ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఆర్.సుశీల గత మూడేళ్లలో జిల్లాలో చేపట్టిన ఉద్యమ పోరాటాల అనుభవాలను సభలో వివరించారు. అనంతరం జిల్లాశాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాశాఖ అధ్యక్ష, కార్యదర్శులుగా జి.దైవకృప, డి.ఆదిలక్ష్మి, గౌరవాధ్యక్షురాలిగా ఆర్.సుశీల, కోశాధికారిగా సత్యవేణి, జిల్లా కార్యాలయ ప్రతినిధులుగా హైమావతి, భవానీ, బి.చంద్రకళతో పాటు పది మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సకిలే సూర్యనారాయణ, కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతలరామచంద్రరావు, బుంగ సత్యనారాయణ, తాడి శ్రీరామమూర్తి, సీఐటీయూ జిల్లాశాఖ అధ్యక్షులు గుదే దుర్గాప్రసాద్, వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారెం వెంకటేశ్వరరావు,ఎస్ఎఫ్ఐ నాయకులు కె.శంకర్, కె.ప్రణీత్‌సాయి తదితరులు పాల్గొని ఐద్వాబృందానికి సంఘీభావం తెలిపారు.

డివిజన్ ఉపాధ్యక్షుడిగా రామరాజు



అంతర్వేది, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా పని చేస్తున్న వేగిరాజు వెంకట్రామరాజు ఏపీరెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అమలాపురం డివిజన్ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రామరాజుకు తహశీల్దార్ ఎం.వెంకటేశ్వరరావు, రెవెన్యూ అధికారుల సంఘం, గ్రామరెవెన్యూ సహాయకుల సంఘం సర్వేయర్లు అభినందనలు తెలిపారు.

అంతర్జాతీయ బాలికా దినోత్సవం

మలికిపురం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): విశ్వేశ్వరాయపురం వివేకానంద పాఠశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎదిగే ఆడపిల్ల ఏమి తెలుసుకోవాలి అనే పుస్తకాన్ని విద్యార్థులకు అందించారు. సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం కోసం విద్యపై దృష్టి పెట్టాలని వక్తలు పేర్కొన్నారు. పీవీవీ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎ.పద్మజ, బి.ఫణిలక్ష్మి, జనవిజ్ఞాన వేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లంపై పట్టు సాధించాలి

అమలాపురం టౌన్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని, అప్పుడే వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని గుళ్లపల్లి వెంకట్రామయ్య మహాలక్ష్మి మెమోరియల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు గుళ్లపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం అమలాపురం భూపయ్య అగ్రహారంలోని ట్రస్టు కార్యాలయంలో కామాక్షీ పీఠంలో ఉచిత పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఆంగ్ల భాషలో క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు నిఘంటవులు, సర్టిఫికెట్లను బహుమతులుగా అందజేశారు. కార్యక్రమంలో శ్రీశ్రీకళావేదిక జిల్లా అధ్యక్షుడు నల్లా నరసింహమూర్తి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. విజేతలుగా దేవర బాల, వారణాశి సాయిరమ్య, వడ్లమూరి షణ్ముఖశ్రీహర్షిణి, మలిశెట్టి రూహిసాత్విక, ఆదిరాజు శ్రీరామచంద్రమూర్తిలు విజేతలుగా నిలిచారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న సత్యనారాయణ

జర్నలిస్టు అప్పారావుకు బండారు నివాళి



అప్పారావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

అమలాపురం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): సుదీర్ఘకాలం పాత్రికేయునిగా పనిచేసిన అడపా అప్పారావు ఆకస్మిక మరణం తీరని లోటని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. అమలాపురం మండలం రోళ్లపాలెంలో సీనియర్ జర్నలిస్టు అడపా అప్పారావు ఇటీవల మరణించగా కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్యే బండారు పరామర్శించారు. అప్పారావు జర్నలిస్టుగా అందరికీ సుపరిచితులైన వ్యక్తి అని, ఆయన మరణం ప్రజలకు, పాత్రికేయులకు తీరని లోటని పేర్కొన్నారు. బండారు, కుటుంబ సభ్యులు, ఇతర నేతలు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

అరుణాచలేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ



పల్లిపాలెంలో అరుణాచలేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

ముమ్మిడివరం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం నగర పంచాయతీ పల్లిపాలెంలోని శ్రీహరిసాకేత వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రక్కన నూతనంగా నిర్మించిన ఆలయంలో అపీతకుచాంబ సమేత శ్రీఅరుణాచలేశ్వరస్వామి, అరుణగిరి వాయుశివలింగ ప్రతిష్ఠా మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. అరుణాచలం కొండ నుంచి సేకరించి తీసుకువచ్చిన రాళ్లతో గిరిని నిర్మించారు. అరుణాచలేశ్వరస్వామితో పాటు మరో ఎనిమిది శివలింగాలను నిర్మించారు. అరుణాచలం గిరి ప్రదక్షిణ నమూనాతో భక్తులు గిరి ప్రదక్షిణ నిర్వహించే వీలుగా వీటిని నిర్మించారు. శనివారం ఉదయం 9.04 గంటలకు ఆలయ అర్చకులు ఆదిత్యశర్మ ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం జరిగింది. యాజమాన్య దంపతులతో విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భారీ అన్నసమారాధన జరిగింది.



బాలికల రక్షణ అందరి బాధ్యత

అంబాజీపేట, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): బాలికల రక్షణ అందరి బాధ్యతని సీహెచ్‌వో బి.అప్పారావు అన్నారు. అంబాజీపేట పీహెచ్‌సీ వద్ద అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. బాలికలు సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా భరోసా ఇవ్వాలన్నారు. బాలికలకు రక్షణ కల్పించడంతో పాటు లక్ష్య సాధనకు చదువును అందించాలన్నారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

స్టాలిన్‌బాబును కలిసిన నేతలు

అంబాజీపేట, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడిగా నియమితులైన నేలపూడి స్టాలిన్‌బాబును ఆ పార్టీ నేతలు కలుసుకుని అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు విత్తనాల శేఖర్, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ముత్తాబత్తుల ప్రశాంత్, వాసంశెట్టి పెదబాబు, దొమ్మేటి సత్యమోహన్, షైలా ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ సంస్కరణలు పేదలకు ఉపయోగకరం



మామిడికుదురులో మాట్లాడుతున్న గొల్లపల్లి అమూల్య

మామిడికుదురు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం జీఎస్టీలో తెచ్చిన సంస్కరణలు పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలుగుదేశం పార్టీ రాజోలు నియోజకవర్గ కన్వీనర్ గొల్లపల్లి అమూల్య పేర్కొన్నారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌లో భాగంగా పార్టీ నాయకులు శనివారం మామిడికుదురు, గెద్దాడ గ్రామాల్లో జీఎస్టీపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అమూల్య మాట్లాడారు. మండలశాఖ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ ఈలి శ్రీనివాస్, బోనం బాబు, భూపతిరాజు సాయిబాబురాజు, సర్పంచ్‌లు గౌస్ మొహిద్దీన్, కోటిపల్లి రత్నమాల, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సమష్టిగా పార్టీని పటిష్ఠ పరుద్దాం

రాజోలు నియోజకవర్గంలో సమష్టిగా పని చేసి తెలుగుదేశం పార్టీని పటిష్ఠ పరుద్దామని ఆ పార్టీ నియోజకవర్గకన్వీనర్ గొల్లపల్లి అమూల్య పేర్కొన్నారు. శనివారం మామిడికుదురులో మండలశాఖ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్టీకిపూర్వవైభవం తీసుకురావడానికి నాయకులు, కార్యకర్తలు పనిచేయాల న్నారు. డెల్టా నీటిసంఘం అధ్యక్షుడు గుబ్బల శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ ఈలి శ్రీనివాస్, సాపే ఏకాదశి, వర్ధినేని బాబ్జి, నాయకులు పాల్గొన్నారు.


ఏపీఆర్ఎస్ఏ డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నిక



ఏపీఆర్ఎస్ఏ అమలాపురం డివిజన్ నూతన కార్యవర్గం

అమలాపురం టౌన్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అమలాపురం డివిజన్ సర్వసభ్య సమావేశం శనివారం అమలాపురం ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా అమలాపురం డివిజన్ ఏపీఆర్ఎస్ఏ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ సంఘ అధ్యక్షుడిగా పలివెల అశోక్‌ప్రసాద్ (అమలాపురం తహశీల్దార్) అసోసియేట్ అధ్యక్షుడిగా పి.సునీల్‌కుమార్ (మామిడికుదురు తహశీల్దార్), ఉపాధ్యక్షులుగా పి.వేణుగోపాలరావు, వి.వెంకటరామరాజు, జి.లలిత, ప్రధాన కార్యదర్శిగా వి.రవికిరణ్ (కాట్రేనికోన డిప్యూటీ తహశీల్దార్), సంయుక్త కార్యదర్శులుగా ఎంఏ ఆలీ, జి.సత్యవేణి, కె.వెంకటేష్, కోశాధికారిగా ఎం.వెంకటరమణ, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా ఆర్.నాగూర్‌మీరాసాహెబ్, జేవీవీఎస్ఎస్ విశ్వనాథం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఎండీ ఇబ్రహీం హాజరయ్యారు. నూతన కార్యవర్గాన్ని వాసా శామ్యూల్ దివాకర్, డి.శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ సిబ్బంది తదితరులు అభినందించారు.

పీఎండీడీకేపై మిషన్ లైవ్ టెలీకాస్ట్



సమనస రైతు సేవాకేంద్రంలో పీఎండీడీకేపై లైవ్ టెలీకాస్ట్‌లో జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు తదితరులు

అమలాపురం రూరల్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషియోజన, పప్పుధాన్య ఆత్మ నిర్భరత మిషన్ ప్రారంభోత్సవ లైవ్ టెలీకాస్ట్‌ను సమనస రైతు సేవా కేంద్రంలో జిల్లా వ్యవసాయాధికారి వి.బోసుబాబుతో పాటు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు వీక్షించారు. సమనసలో సర్పంచ్ పరమట శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో పీఎండీడీకేపై మిషన్ ప్రారంభంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పలు అంశాలను లైవ్ టెలీకాస్ట్ ద్వారా వివరించారు. ప్రభుత్వం ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలతో పాటు వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి, పశుపాలన, ఆహార ప్రాసెసింగ్ రంగాల్లో చేపట్టనున్న ప్రాజెక్టుల గురించి వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్, ఏబీసీఎస్ఎఫ్ ఏవో శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఉదయబాబు, ఎంపీటీసీ ఉడుము రామకృష్ణ, టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు కరెళ్ల భాస్కరరావు, చంటిరాజు, కోడూరి రామమూర్తి, ప్రేమ్‌కుమార్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రోడ్డుపై చెత్త తొలగింపు

ముమ్మిడివరం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని కొత్తలంకకు వెళ్లే మార్గం ప్రక్కన ఉన్న డంపింగ్ యార్డులోకి వర్షాల కారణంగా వాహనాలు లోపలకు వెళ్లకపోవడంతో చెత్తను రోడ్డుపక్కన పడవేస్తున్నారు. చెత్త ఎక్కువగా పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈవిషయంపై కమిషనర్ పి.రవివర్మ స్పందించి చెత్తను తొలగించి రోడ్డును క్లియర్ చేయాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. దీంతో సిబ్బంది వెంటనే జేసీబీలతో రోడ్డును క్లియర్ చేయడంతో డంపింగ్ యార్డులోకి చెత్తను తరలించే వాహనాలు వెళ్లడానికి వెసులుబాటు కలిగింది. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టామని కమిషనర్ రవివర్మ తెలిపారు.

ఆదిత్య స్కూలులో గ్రాండ్ పేరెంట్స్ డే

అమలాపురంరూరల్, అక్టోబరు11(ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచి బంధుత్వాలను తెలియజేసేందుకు గ్రాండ్ పేరెంట్స్ డేను ఏటా నిర్వహిస్తున్నామని కామనగరువు ఆదిత్య స్కూలు ప్రిన్సిపాల్ రామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డేను ఘనంగా నిర్వహించారు. చిన్నారుల అమ్మమ్మలు, నాన్నమ్మలు, తాతయ్యలతో ఆటల పోటీలు నిర్వహించారు. చిన్నారులు గ్రాండ్స్ పేరెంట్స్‌కు పాద పూజలు నిర్వహించగా వారు ఆశీర్వదించారు. గ్రాండ్ పేరెంట్స్‌డే పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమ నిర్వాహకులను విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్.శృతిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ పీఎస్వీ చలపతిరావు అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీసుధ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోటి సంతకాల ఉద్యమాన్ని విజయవంతం చేయండి

పి.గన్నవరం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని వైసీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు అన్నారు. పోతవరం వైసీపీ కార్యాలయంలో శనివారం వైసీపీ మండల అధ్యక్షుడు యన్నాబత్తుల ఆనంద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి, వైసీపీ నియోజకవర్గ పరిశీలకుడు చింతలపాటి శ్రీనివాసరాజు, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, నాయకులు నక్కా వెంకటేశ్వరరావు, కొమ్ముల రాము, మేడిశెట్టి శ్రీనివాస్, విత్తనాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు యానాంలో వీఏ రాత పరీక్ష

యానాం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): పుదుచ్చేరి రెవెన్యూ శాఖలో ఖాళీగా ఉన్న విలేజ్ అసిస్టెంట్(వీఏ), ఎంటీఎస్ పోస్టులకు సంబంధించి పుదుచ్చేరి రాష్ట్ర వ్యాపంగా ఆదివారం రాత పరీక్ష జరగనుంది. 1,917మంది అభ్యర్థుల కోసం యానాంలో ఏడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాలను శనివారం పుదుచ్చేరి నుంచి వచ్చిన ప్రత్యేక అధికారి ఇషీతారాతీ, యానాం పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ పరిశీలించారు. పరీక్ష నిర్వహణకు యానాం పాలనాయంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది.

'యానాంలో అనధికార మెడికల్ షాపులు'

యానాం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా యానాంలో అనధికారికంగా మెడికల్‌షాపులు నిర్వహిస్తున్నారని అంబేద్కర్‌నగర్‌కు చెందిన సామాజిక కార్యకర్త తిరుకోటి గోపి ఆరోపించారు. శుక్రవారం ఆయన పరిపాలనాధికారి అంకిత్‌కుమార్‌కు ఫిర్యాదుచేశారు. దీనిపై యానాం డిప్యూటీ తహసీల్దార్ విచారణ చేపట్టారు. అనంతరం ఆయన ఆర్ఏకు నివేదిక అందించారు. నివేదిక ఆధారంగా అనుమతులు లేని షాపులపై ఆర్ఏ చర్యలు తీసుకుంటారని ఫిర్యాదుదారుడు గోపి తెలిపారు.

పేదల పెన్నిధి సీఎం సహాయనిధి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు

ఐ.పోలవరం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి పేద రోగుల పాలిటి పెన్నిధిగా ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అభివర్ణించారు. మురమళ్ళ క్యాంపు కార్యాలయం వద్ద శనివారం నియోజకవర్గ పరిధిలో 9మంది లబ్ధిదారులకు రూ.19లక్షల సీఎం సహాయనిధి విలువైన చెక్కులను పంపిణీ చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గుత్తుల సాయి, పార్టీ మండలాధ్యక్షుడు సాగిరాజు సూరిబాబురాజు, తెలుగు యువత అధ్యక్షుడు కాకర్లపూడి రాజేష్, చోడిశెట్టి బ్రహ్మానందం పాల్గొన్నారు.

పేదల పాలిట వరం..

మామిడికుదురు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని జనసేన మండలశాఖ అధ్యక్షుడు జాలెం శ్రీనివాసరాజా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఆదేశాలతో శనివారం లబ్ధిదారులకు పాశర్లపూడిలో పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ పెనుమాల లక్ష్మి, సొసైటీ చైర్మన్ మందా గాంధీ, సర్పంచ్ అడబాల తాతకాపు, బోనం బాబు, మెండా ఆదినారాయణ, చుట్టుగుళ్ల కిశోర్, తుండూరి బుజ్జి పాల్గొన్నారు.

పి.గన్నవరం, (ఆంధ్రజ్యోతి): లంకలగన్నవరం శివారు డొక్కా సీతమ్మ కాలనీకి చెందిన పినపోతు రాంబాబు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.46వేలను అతడికి కూటమి నాయకులు అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అవనిగడ్డ సత్యనారాయణ, గనిశెట్టి ఈశ్వర్, యర్రంశెట్టి వెంకటరమణ, గనిశెట్టి శ్రీనివాసరావు, పైడి బుజ్జి, చిట్టాల పెద్దజోగేశ్వరరావు, వేమన రామకృష్ణ, పిల్లి శివయ్య, నాగాబత్తుల బుజ్జి, శేరు పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండును పునరుద్ధరించాలని రిలే దీక్ష

ముమ్మిడివరం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరంలో ఉన్న ఆర్టీసీ బస్టాండును వెంటనే పునరుద్ధరించాలని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి చీకురుమెల్లి రవికుమార్ డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న సమైక్యాంధ్ర ఉద్యమ శిబిరం వద్ద శనివారం రవికుమార్ రిలే దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంతో చాలా కాలంగా ఆర్టీసీ బస్టాండులోకి బస్సులు రాకపోకలు సాగించడం లేదని, దీంతో ప్రయాణికులు రోడ్డుపైనే ఎండలోను, వానలోను బస్సుల కోసం నిరీక్షించాల్సి వస్తుందన్నారు. ఈదీక్షకు రిపబ్లికన్ పార్టీ నాయకులు బి.శరత్, సీపీఎం నాయకుడు సకిలే సూర్యనారాయణ సంఘీభావం తెలిపారు.

వసతి గృహం పరిశీలన

అంబాజీపేట, అక్టోబరు11(ఆంధ్రజ్యోతి):గంగలకుర్రులోనిసమీకృత హాస్టల్‌ను శనివారం ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు పరిశీలించారు. వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, రక్షితతాగునీరు అందించాలన్నారు. సీహెచ్‌వో బి.అప్పారావు ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

జీఎస్టీ తగ్గింపుతో పేదలకు మేలు

మలికిపురం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): జీఎస్టీ తగ్గింపుతో ప్రతీ కుటుంబానికి రూ.15వేలు ఆదా అవుతుందని టీడీపీ రాజోలు ఇన్‌చార్జి గొల్లపల్లి అమూల్య అన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ లో భాగంగా శనివారం తూర్పుపాలెం, జి.పల్లిపాలెం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఆరోగ్య సేవలు, బీమాపై పూర్తిగా జీఎస్టీ మినహాయింపు ఉందన్నారు. కార్యక్రమంలో ముదునూరి చినబాబు, బందెల పద్మ, మంగెన భూదేవి, అడబాల యుగంధర్, అడబాల సాయిబాబు, సాయిబాబురాజు, చెల్లింగి సత్యనారాయణ, జిల్లెల్ల బాబుప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

బాణసంచా కేంద్రాలపై దాడులు

అల్లవరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): సీఐ డి.ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో అల్లవరం ఎస్ఐ బి.సంపత్‌కుమార్ తన సిబ్బందితో మండలంలోని పలు గ్రామాల్లో శనివారం దాడులు నిర్వహించారు. శుక్రవారం బోడసకుర్రులో జక్కా వీరభద్రం ఇంటి వద్ద రూ.2లక్షల విలువైన బాణసంచా మందును స్వాధీనం చేసుకుని అతడిని అరెస్టు చేశారు. అల్లవరం, గూడాల గ్రామాల్లో ఇద్దరి వద్ద నుంచి మందును స్వాధీనం చేసుకున్నారు. శనివారం కోడూరుపాడులో దాడిచేసి కిరాణా వ్యాపారి ఆకుల బాబి వద్ద రూ.8వేలు విలువైన పాత మతాబుల మందును స్వాధీనం చేసుకున్నామన్నారు. తాత్కాలిక బాణసంచా లైసెన్సుదారుల ఇళ్లల్లో ఎస్ఐ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. బాణసంచా తయారుచేసినా, విక్రయించినా చర్యలు చేపడతామని ఎస్ఐ హెచ్చరించారు.

ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే

అమలాపురం రూరల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచి బంధుత్వాలను తెలియజేసేందుకు గ్రాండ్ పేరెంట్స్ డేను ఏటా నిర్వహిస్తున్నామని కామనగరువు ఆదిత్య స్కూల్ ప్రిన్సిపాల్ రామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహించారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే వేగుళ్ల పరామర్శ


సోమేశ్వరంలో బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే, ఇతరులు

రాయవరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రాయవరం శ్రీగణపతి గ్రాండ్ ఫైర్ వర్క్సులో ఈనెల 8న జరిగిన బాణసంచా పేలుడు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను శనివారం ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పరామర్శించారు. సోమేశ్వరం గ్రామానికి చెందిన పాకా అరుణ, వాసంశెట్టి విజయలక్ష్మి కుటుంబాలను కలిసి సంతాపం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనుకోని సంఘటన కారణంగా కొన్ని కుటుంబాలు శోకసముద్రంలో మునిగిపోయాయన్నారు. రాయవరంలో ఇటువంటి సంఘటన చోటుచేసుకోవడం దురదృష్టకరమన్నారు. చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానన్నారు. ఎమ్మెల్యే వెంట వైసీపీ అమలాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వైఆర్కే పరమహంస, సహకార సంఘం ఛైర్మన్ శాకా కోటేశ్వరరావు, టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు శాకా శ్రీనివాస్, రావుల సత్యనారాయణ, అంబవరపు సత్యనారాయణ, నీటి సంఘం డైరెక్టర్ పిల్లి వెంకటరమణ, కూటమి నాయకులు, తదితరులు ఉన్నారు.

ఇదేనా స్వచ్ఛత హీ సేవ అంటే ?

● గొల్లపుంత కాలనీలో వ్యర్థాలు తొలగించకుండా సగంలో వదిలేసిన వైనం


సగం చెత్త తొలగించి వదిలేసిన దృశ్యం

మండపేట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండపేట పట్టణంలోని 20వ వార్డు గొల్లపుంత కాలనీకి రాకపోకలు సాగించే రెండు కిలో మీటర్ల మేర రోడ్డుకిరువైపులా స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా పరిసరాలను శుభ్రం చేశారు. అప్పట్లో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణితోపాటు, కమిషనర్ రంగారావు, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు హాజరై అట్టహాసంగా ప్రారంభించారు. కాగా, వాస్తవానికి రోడ్డు శివారు వరకు వ్యర్థాలు తొలగించాల్సి ఉండగా, మధ్యలోనే వదిలేశారు. అసలు స్వచ్ఛత హీ సేవ అంటే ఏమిటీ? అని ఆ కాలనీ వాసులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. గతంలో ఇక్కడ రోడ్డు పనులు చేసేటప్పుడు కూడా ఇలాగే వదిలేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పేలుడు ప్రాంతాన్ని పరిశీలించిన సివిల్ జడ్జి


రాయవరంలో పరిశీలిస్తున్న అనపర్తి సివిల్ జడ్జి వంశీకృష్ణ

రాయవరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రాయవరం శివారు ప్రాంతంలో ఈనెల 8న శ్రీగణపతి గ్రాండ్ ఫైర్‌వర్క్సులో బాణసంచా విస్ఫోటనం జరిగిన కారణంగా ఎనిమిది మంది మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆ ప్రాంతాన్ని శనివారం అనపర్తి సివిల్ కోర్టు న్యాయమూర్తి వంశీకృష్ణ పరిశీలించారు. దీనిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట ఎస్ఐ డీ.సురేష్ బాబు, వీఆర్వోలు సుబ్బారావు, నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ లక్ష్యం దిశగా దంగేరు

● చెత్త నుంచి సంపద ఉత్పత్తిలో రికార్డు
● ఇటీవల అమలాపురంలో జిల్లా స్థాయిలో స్వచ్ఛ అవార్డు కైవసం



చెత్త నుంచి సంపద ఉత్పత్తి కేంద్రం వద్ద సిబ్బందికి సూచనలిస్తున్న అధికారులు (ఫైల్)

కె.గంగవరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో చెత్త సేకరించి, దాన్ని సంపదగా మార్చి పంచాయతీలను ఆర్థికంగా పరిపుష్టి చేయడానికి గతంలో టీడీపీ ప్రభుత్వం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను నెలకొల్పింది. మండలంలోని ప్రతి గ్రామంలోనూ ఈ కేంద్రాలను నిర్మించగా, చెత్త సేకరణ, వర్మీ కంపోస్టు తయారీని ఆయా పంచాయతీలు ప్రారంభించాయి. కాగా, ఆదాయం వచ్చే సమయంలో ప్రభుత్వం మారడంతో అవి మూలనపడ్డాయి. గత వైసీపీ ప్రభుత్వం చెత్తసేకరణకు పన్ను వేయడంలో ఆసక్తి చూపించింది. కానీ సేకరించిన చెత్త నుంచి సంపద ఉత్పత్తి పై దృష్టి పెట్టలేదు. దీంతో చెత్త నుంచి సంపద ఉత్పత్తి కేంద్రాలు అటకెక్కాయి. మరలా కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత చెత్త నుంచి సంపద ఉత్పత్తిపై దృష్టిపెట్టింది. ప్రస్తుతం పక్కాగా చెత్త సేకరణ చేపడుతూ... సంపద సృష్టిస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని దంగేరులో చెత్త నుంచి సంపద ఉత్పత్తి కేంద్రం ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ రికార్డు సృష్టిస్తోంది. ఈ గ్రామంలో 2018 వ సంవత్సరంలో చెత్త నుంచి సంపద ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పారు. అప్పటి నుంచి గ్రామంలో చెత్త సేకరణ చేసి వర్మీకంపోస్టు తయారు చేస్తున్నారు. 2018 నుంచి 2024 వరకు రూ. 42,560లను వర్మీకంపోస్టు విక్రయాల ద్వారా సంపాదించారు. గ్రామంలో చెత్తసేకరణ విధానం, సంపద ఉత్పత్తి కేంద్రం నిర్వహణపై కేంద్ర ప్రభుత్వ బృందాలు తనిఖీలు చేసి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్రలో జిల్లా స్థాయిలో అవార్డు సాధించి పలు పంచాయతీలకు ఆదర్శంగా నిలిచింది. ఇటీవల అమలాపురంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో గ్రామ కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ,గ్రీన్ అంబాసిడర్ ఉంగ్రాజవరపు మారేష్ ఉత్తమ పంచాయతీ అవార్డును అందుకున్నారు.


వర్మీకంపోస్టు తయారీ విధానాన్ని విద్యార్థులకు వివరిస్తున్న కార్యదర్శి సత్యనారాయణ (ఫైల్)

ఐద్వా పోరాటాలతోనే...
మహిళలకు ప్రత్యేక చట్టాలు

● రాష్ట్ర నాయకురాలు పూర్ణ


ఐద్వా జిల్లాశాఖ నూతన కార్యవర్గంతో పూర్ణ

అమలాపురంటౌన్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పోరాటాల ఫలితంగానే మహిళల రక్షణకు ఎన్నో చట్టాలు సాధించామని ఐద్వా రాష్ట్ర నాయకురాలు పూర్ణ పేర్కొన్నారు. అమలాపురంయూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ఐద్వా జిల్లా మహాసభలు శనివారం నిర్వహించారు. పూర్వ జిల్లా కోశాధికారి కందికట్ల గిరిజ ఐద్వా పతాకాన్ని ఆవిష్కరించి సభను ప్రారంభించారు. తొలుత కుడుపూడి రాఘవమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఐద్వా అధ్యక్ష, కార్యవర్గంగా జె.గిరిజసుధారాణి వ్యవహరించారు. ముఖ్య అతిథిగా పూర్ణ మాట్లాడుతూ మహిళలపై జరిగే హింసను అరికట్టడంతో పాటు కుటుంబాలను గుల్ల చేస్తున్న మద్యం, మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఐద్వా నిరంతర పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. మైక్రో ఫైనాన్స్ వ్యాపారాలకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. 1981లో ప్రారంభమైన ఐద్వా దేశంలోని అన్ని రాష్ట్రాలకు విస్తరించిందన్నారు. మహిళలకు ఆస్తి హక్కు, వరకట్న నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టం వంటి ఎన్నో చట్టాలను ఐద్వా పోరాటాల ఫలితంగానే సాధించామ న్నారు. ఈ నెల13,14,15 తేదీల్లో అనంతపురంలో జరిగే ఐద్వా రాష్ట్రమహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల హామీగా ఇచ్చిన ఆడబిడ్డ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఆర్.సుశీల గత మూడేళ్లలో జిల్లాలో చేపట్టిన ఉద్యమ పోరాటాల అనుభవాలను సభలో వివరించారు. అనంతరం జిల్లాశాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాశాఖ అధ్యక్ష, కార్యదర్శులుగా జి.దైవకృప, డి.ఆదిలక్ష్మి, గౌరవాధ్యక్షురాలిగా ఆర్.సుశీల, కోశాధికారిగా సత్యవేణి, జిల్లా కార్యాలయ ప్రతినిధులుగా హైమావతి, భవానీ, బి.చంద్రకళతో పాటు పది మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సకిలే సూర్యనారాయణ, కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతలరామచంద్రరావు, బుంగ సత్యనారాయణ, తాడి శ్రీరామమూర్తి, సీఐటీయూ జిల్లాశాఖ అధ్యక్షులు గుదే దుర్గాప్రసాద్, వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారెం వెంకటేశ్వరరావు,ఎస్ఎఫ్ఐ నాయకులు కె.శంకర్, కె.ప్రణీత్‌సాయి తదితరులు పాల్గొని ఐద్వాబృందానికి సంఘీభావం తెలిపారు.

మట్టి తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలి

రాయవరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : చెల్లూరు సూర్యారావుపేట శ్రీనగర్ వద్ద నిర్మిస్తున్న డ్రైన్, సీసీ రోడ్డు పనుల్లో భాగంగా డ్రైన్ నిర్మాణం కోసం మట్టిని తవ్వగా ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా దాన్ని తరలించుకుపోయారని, అట్టివారిపై చర్యలు తీసుకోవాలని టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు చుండ్రు వీర్రాజు డిమాండ్ చేశారు. శనివారం చెల్లూరులో ఆయన మాట్లాడుతూ డ్రైన్ నిర్మాణం కోసం మట్టిని తవ్వగా ప్రైవేట్ వ్యక్తులు సుమారు 15 ట్రాక్టర్ల మట్టిని తరలించుకుపోయారన్నారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వీర్రాజు కోరారు.

పోలీసుల దాడులు ముమ్మరం


అల్లవరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రాయవరం మండలం కొమరిపాలెం వద్ద బాణసంచా పేలుడు దుర్ఘటనలో అల్లవరం పోలీసులు ముమ్మరంగా దాడులు నిర్వహిస్తున్నారు. సీఐ డీ.ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ బీ.సంపత్‌కుమార్ తన సిబ్బందితో కలిసి మండలంలోని పలు గ్రామాల్లో శనివారం దాడులు నిర్వహించారు. శుక్రవారం బోడసకుర్రులో జక్కా వీరభద్రం ఇంటి వద్ద రూ.రెండు లక్షల విలువైన మందు గుండును స్వాధీనం చేసుకుని అతడిని అరెస్టు చేశారు.

రెవెన్యూ అసోసియేషన్ డివిజన్ ఎన్నిక ఏకగ్రీవం


రామచంద్రపురం డివిజన్ రెవెన్యూ అసోసియేషన్ కార్యవర్గం

రామచంద్రపురం(ద్రాక్షారామ), అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం రెవెన్యూ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడిగా రామచంద్రపురం తహశీల్దార్ బండి మృత్యుంజయరావు ఎన్నికయ్యారు. రెవెన్యూ అసోసియేషన్ డివిజన్ ఎన్నికలు శనివారం ఆర్డీవో కార్యాలయంలో జరిగాయి. కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేట్ ప్రెసిడెంట్‌గా మేడిశెట్టి హరిచంద్రవరప్రసాద్(డీటీ రీసర్వే), ఉపాధ్యక్షులుగా కె.మురళీకృష్ణ(కె.గంగవరం), ఐ.సంధ్య(రాయవరం),పి.రామారావు(రామచంద్రపురం), కార్యదర్శిగా బి.వెంకటభాస్కర్(తహశీల్దార్,రాయవరం), సంయుక్త కార్యదర్శులుగా పి.అవతార్ మెహర్‌బాబా, పడాల సత్యరామప్రసాద్, ఆర్డీవో దఫేదర్, బి.అర్జమ్మ, ఆర్ఐ(కపిలేశ్వరపురం), కోశాధికారిగా పి.శ్రీరామ్‌ప్రసాద్(తహశీల్దార్, కె.గంగవరం), కార్యవర్గ సభ్యులుగా వి.దేవేందర్‌కుమార్,సీహెచ్.సుజాత, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా పి.మురళీ(డీటీ) వ్యవహరించారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మాజీ అసోసియేట్ అధ్యక్షుడు వాసా సామ్యూల్ దివాకర్, జిల్లా అధ్యక్షుడు డి.శ్రీనివాస్ విచ్చేశారు.

జనార్దనస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు


అనుశ్రీ దంపతులను సత్కరిస్తున్న ట్రస్ట్‌బోర్డు సభ్యులు, జనసేన నాయకులు

ఆలమూరు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ఆలమూరులో జనార్దనస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.రాజమహేంద్రవరం అనుశ్రీ ఫిలిం డిస్ట్రిబ్యూటర్ అత్తి సత్యనారాయణ అనురాధదేవి దంపతులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్ బైరిశెట్టి రాంబాబు, సభ్యులు, జనసేన నాయకులు స్వాగతం పలికారు. ఘనంగా సత్కరించారు.

శనేశ్వరస్వామి ఆలయంలో పూజలు


శనేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కొత్తపేట, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): మందపల్లిలో శనేశ్వర(మందేశ్వర)స్వామి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వేకువజాము నుంచే స్వామివారి సర్వదర్శనాలకు, తైలాభిషేకాలకు క్యూ కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ సేవల ద్వారా స్వామివారికి రూ.1,48,331 ఒక్కరోజు ఆదాయం వచ్చినట్టు ఆలయ సహాయ కమిషనర్లు, ఈవో దారపురెడ్డి సురేష్‌బాబు తెలిపారు.

పెదపళ్లలో మెగా నేత్ర వైద్య శిబిరం



ఆలమూరు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెదపళ్లలో శనివారం కపిలేశ్వరపురం ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి, ఫ్రీడం ఆయిల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు నిరంజన్, సత్యనారాయణ, మహావీర్ 206 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.74 మందికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. కంటి ఆపరేషన్‌కు ఎంపిక చేసిన 22మందిని కపిలేశ్వరపురం తరలించారు. కార్యక్రమంలో ఫ్రీడం ఆయిల్ ప్రతినిధి అంజలీరజదాన్, సర్పంచ్ యేడిద సత్యశ్రీ, ఎంపీటీసీ నెక్కంటి ప్రమీలా, టీడీపీ నాయకుడు సలాది నాగేశ్వరరావు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయాన్ని పునర్నిర్మించాలి

టీడీపీ నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న వాసంశెట్టి సత్యనారాయణ

కొత్తపేట, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): బ్రిటిష్ కాలానికి చెందిన తహశీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరిందని, వెంటనే పునర్నిర్మించాలని టీడీపీ నాయకుడు వాసంశెట్టి సత్యనారాయణ కోరారు. శనివారం ఆయన అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశంలో గ్రామంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. కొత్తపేటలో సవరించిన జీఎస్టీ ధరలు అమలు చేయాలని, తల్లికి వందనం విద్యుత్ బిల్లులు లోపాల కారణంగా నిలిచిపోయాయని, బిల్లులను సవరించాలని, అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు అందించాలని, రూ.5 లక్షల ఆదాయం పేరుతో ట్రస్టు బోర్డులు నిలిపివేసిన దేవాలయాలకు సింగిల్ ట్రస్టీని నియమించాలని, అన్నా క్యాంటీన్ త్వరగా ప్రారంభించాలని, పుష్కరాల సందర్భంగా దేవాలయాల అభివృద్ధికి నిధులు అందించాలని తీర్మానాలు చేశారు. సమావేశంలో టీడీపీ మండలాధ్యక్షుడు గనిశెట్టి వీరేష్, బూసి జయలక్ష్మి, ముత్యాల బాబ్జి, బూసి భాస్కరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, కడలి భీమేశ్వరరావు, యెలిశెట్టి ప్రభాకర్, బయ్యే రాంబాబు, బూసి విష్ణుమూర్తి పాల్గొన్నారు.

అన్నదాన ట్రస్టుకు టేబుల్స్, కుర్చీలు బహూకరణ


అన్నదాన ట్రస్టుకు టేబుల్స్, కుర్చీలు బహూకరిస్తున్న దృశ్యం

ఆలమూరు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ఆలమూరు అయ్యప్పస్వామి ఆలయంలో కొనసాగుతున్న అన్నపూర్ణ అన్నదాన ట్రస్టుకు దాతలు రూ.60 వేలు విలువైన టేబుల్స్ కుర్చీలు బహూకరించారు. స్థానిక వ్యాపారవేత్త వంటిపల్లి కృష్ణమూర్తి 20 టేబుల్స్, వంటిపల్లి మిషితకృష్ణ, మిహిరాకృష్ణ 60 కుర్చీలు సమకూర్చారు. వాటిని వ్యాపారవేత్త వంటిపల్లి పాపారావు విశాలాక్షి దంపతులు, వంటిపల్లి మురళీకృష్ణ చేతుల మీదుగా ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ వంటిపల్లి సతీష్‌కుమార్‌కు అందించారు. ఈ సందర్భంగా పాపారావు దంపతులను సత్కరించి అభినందించారు. ఆలయ ప్రధానార్చకుడు అంగర వేణుగోపాలాచార్యులు, ట్రస్ట్ సభ్యులు చీపురుపల్లి గణేష్, వైట్ల అభిచౌదరి, రాంకుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

ఉద్యోగ మేళాలో 18 మంది ఎంపిక


ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు

రామచంద్రపురం(ద్రాక్షారామ), అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రామచంద్రపురంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధి కార్యాలయంలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళాలో 18 మంది ఎంపికైనట్టు ప్రాజెక్టు డైరెక్టరు రామ్‌కుమార్ తెలిపారు. టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీ నిర్వహించిన ఎంపికలు 18 మందికి నియామక పత్రాలు అందజేసినట్టు చెప్పారు. ఎంపికైన వారు జాబ్‌మేళా నిర్వహించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం, మంత్రి సుభాష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

రావులపాలెంలో ఘనంగా అన్నసమారాధన

రావులపాలెం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): దేవీశరన్నవరాత్రుల ముగింపు అనంతరం రావులపాలెం మండలంలోని రావులపాలెం-ఈతకోట రోడ్డులో కనకదుర్గమ్మ ఆలయం వద్ద, ముమ్మిడివరప్పాడులో భారీ అన్నసమారాధన నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


అన్నసమారాధనలో పాల్గొన్న భక్తులు

జీఎస్టీ తగ్గింపుతో అన్నివర్గాలకు మేలు

ప్రచార కార్యక్రమంలో మంత్రి సుభాష్


వెలంపాలెంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న మంత్రి సుభాష్

ద్రాక్షారామ, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): జీఎస్టీ తగ్గింపుతో సమాజంలో అన్నివర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని మంత్రి సుభాష్ అన్నారు. శనివారం రామచంద్రపురం మండలం వెలంపాలెంలో నిర్వహించిన ఇంటింటా ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జీఎస్టీ నూతన సంస్కరణలతో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గాయని, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. తగ్గిన జీఎస్టీపై సీఎం చంద్రబాబు పిలుపుతో ఈ నెల 19 వరకు అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహిస్తామని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, టేకుమూడి సత్యనారాయణ, పెంకె సాంబశివరావు, కామేశ్వరరావు, వాసంశెట్టి శ్రీనివాస్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

కందులపాలెం గ్రామైక్య సంఘానికి అభినందన


సంఘం అధ్యక్షురాలు, సభ్యులను అభినందిస్తున్న సత్యం

ద్రాక్షారామ, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం మండలం కందులపాలెం గ్రామైక్య సంఘానికి స్వచ్ఛ అవార్డు రా వడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. కలెక్టర్ చేతుల మీ దుగా అవార్డు అందుకున్న గ్రామ సంఘం అధ్యక్షురాలు అవ్వారి మం గాదేవి, వీవోఏ ఎం.నాగలక్ష్మి, సం ఘం సభ్యులు, ఏపీఎం శ్రీధర్‌లు టీ డీపీ మహిళా నాయకురాలు వైట్ల గజలక్ష్మి ఆధ్వర్యంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యంను కలిశారు. అవార్డుకు కృషి చేసిన సభ్యులు, గ్రామ సంఘం, మండల సమాఖ్య అధ్యక్షురాలు సూర్యకుమారిని సత్యం అభినందించారు.

కుంగిన రహదారి.. పొంచి వున్న ప్రమాదం



మండపేట శివారు గొల్లపుంత కాలనీకి కూత వేటుదూరంలో ఓఎన్‌జీసీ సంస్థ తవ్వకాలు జరిపి గ్యాస్ నిక్షేపాల కోసం అన్వేషణ చేపట్టింది. అందుకోసం మండపేట ఆలమూరు రోడ్డు నుంచి గొడ్డు కాల్వను అనుకుని పేపరు మిల్లు నుంచి నేరుగా ఓఎన్‌జీసీ సైట్‌కు సంస్థ కాల్వగట్టుపై గ్రావెల్‌రోడ్డు వేసింది. రోడ్డు పాడవకుండా మురుగుకాల్వ పక్కన రాళ్లతో రివిట్‌మెంట్ కూడా నిర్మించారు. అయితే నాణ్యత లోపమో ఏమో తెలియదు గాని రోడ్డు కుంగిపోయింది. ఈ రోడ్డులో ప్రయాణిస్తే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. కుంగిన రోడ్డు స్థానే పటిష్ఠమైన రోడ్డు నిర్మించాలని రైతులు సంస్థను కోరుతున్నారు.

-మండపేట

నేడు యానాంలో వీఏ రాత పరీక్ష

యానాం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): పుదుచ్చేరి రెవెన్యూ శాఖలో ఖాళీగా ఉన్న విలేజ్ అసిస్టెంట్(వీఏ), ఎంటీఎస్ పోస్టులకు సంబంధించి పుదుచ్చేరి వ్యాప్తంగా ఈ నెల 12వ తేదీ ఆదివారం రాత పరీక్ష జరుగనుంది. యానాంకు సంబంధించి ఊడే పరీక్ష కేంద్రాల్లో 1917మంది పరీక్షకు హాజకుకానున్నారు. ఇందుకు సంబంధించి పరీక్ష కేంద్రాలను పుదుచ్చేరి నుంచి వచ్చిన ప్రత్యేక అధికారి ఇషీతారాతీ, యానాం పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ పర్యవేక్షించారు. పరీక్ష నిర్వహణకు యానాం పాలనా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది.